# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 30, అక్టోబర్ 2025 | 16 పేజీలు




# ఖమ్మం జిల్లాపై మొంథా.. ఎఫెక్ట్

- పొర్లి పొంగుతున్న వాగులు వంకలు
- తీవ్రంగా పంట నష్టం
- పునరావాస కేంద్రాలకు మున్నేరు బాధితులు
- రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- నిమ్మ వాగులో గల్లంతైన డిసిఎం, డ్రైవర్
- ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దులో కేంద్రీకృతమైన తుఫాన్
- విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన కలెక్టర్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచన
- టోల్ ఫ్రీ నెంబర్: 1077సెల్ ఫోన్ నెంబర్:9063211298

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను తీరాన్ని తాకింది. కాకినాడ మచిలీపట్నం మధ్య అంతర్వేదిపాలెం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని తాకింది. అనంతరం బలమైన తుపానుగా కొనసాగుతోంది. మరోవైపు తుపాను ప్రభావంతో ఆంధ్రకు సమీపంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుఫాన్ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్ ను అధికారులు ప్రకటించారు.

**ఖమ్మం అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

తుఫాన్ దాటికి వాగులు, వంకలు పొర్లి పొంగుతున్నాయి. పంటకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. పత్తి ,వరి, మొక్కజొన్న, కంది, బొప్పాయి, ఇతర కూరగాయలు, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, అప్రమతంగా ఉన్నాయి.

అశ్వారావుపేట కు చెందిన డీసీఎం వ్యాన్ అంజనాపురం వద్ద నిమ్మవాగులో కొట్టుకుపోయింది.



# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్



## వాగులో కొట్టుకుపోయిన డీసీఎం వ్యాన్

- డ్రైవర్ గల్లంతు...!
- కళ్ళముందే కొట్టుకొని పోతున్నా కాపాడలేని హృదయ విధారం..
- మృతుడు అశ్వారావుపేటకు చెందిన మురళిగా గుర్తింపు..
- గాలింపు చెర్యలు చేపట్టిన పోలీసులు...
- ముగ్గురు మంత్రులు ఉన్నా ముందుపడని బ్రిడ్జి నిర్మాణం..?

కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త :

2వ పేజీలో...

# మోత మోగిస్తున్న.. మొంథా

**తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు**

- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- నేలమట్టమైన వరి పంట
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- జిల్లాలో విద్యాసంస్థలు బంద్

కొత్తగూడెం అక్టోబర్ 29 ప్రభాతవార్త:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడడంతో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రహదారిలోని జలమయ్యాయి లోతట్టు





2వ పేజీలో...



2వ పేజీలో...

# సింగరేణిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

**28 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి..., లక్ష, 80 క్యూ మీ ఓబికి అంతరాయం**

సత్తుపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన తుఫాన్ ప్రభావం వల్ల గత రాత్రి నుంచి ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి, ఓవర్ బర్డెన్(ఓబి)కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్, కిస్తారం, ఓపెన్ కాస్ట్ గనులలో మంగళవారం రాత్రి కురిసిన

## రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులే

**విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



16వ పేజీలో...

# ఖమ్మం జిల్లా పై మొంథా తుపాను ఎఫెక్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ వ్యాన్ అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం గ్రామానికి చెందిన మును గొండ వెంకటముత్యం అనే వ్యక్తికి చెందింది గా భావిస్తున్నారు. వ్యాన్లో చిక్కుకున్న డ్రైవర్ ఆరెపల్లి మురళి గల్లంతయ్యాడు.ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

తుఫాన్ ప్రభావంతో పలు రైలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఖమ్మంలో వందే భారత్, వరంగల్ లో ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ,స్టేషన్ ఘన్పూర్ లో సాయి నగర్ ఎక్స్ ప్రెస్ , మహబూబాబాద్ లో కృష్ణ ఎక్స్ ప్రెస్ , గుండ్రాతి మడుగులో కోణార్క్ ఎక్స్ ప్రెస్, డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలిచిపోయాయి. డోర్నకల్ లో పట్టాలపై భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సికింద్రాబాద్ నుంచి డోర్నకల్ మీదుగా విజయవాడకు వెళ్లే పలు రైళ్లు లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఖమ్మంలో మున్నేరు తీవ్ర స్థాయిలో వరద ప్రవహిస్తూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావా కేంద్రాలకు అధికారులు తరలించారు.

గత ఏడాది మున్నేరు తీవ్ర స్థాయిలో ముంచేతడంతో ప్రజలు భయం గుప్పెట్లో గడిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈసారి ఆ స్థాయిలో నష్టం రాకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టారు. ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు. నయాబజార్, దంసలాపురం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రాలను అధికారులు గుర్తించారు. మున్నేరు ప్రవాహక ప్రాంత ఏరియాలలో నివాసం ఉంటున్న కాల్వ ఒడ్డు, మోతే నగర్, కరుణగిరి, టీచర్స్ కాలనీ, జలగం నగర్, కోట నారాయణపురం, దమసలాపురం, పరివాహక ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మున్నేరు వరద ఏ క్షణాన ముంచేత్తుతుందోనని ప్రజలు తీవ్ర భయాం దోళనలో ఉన్నారు. కూడా పెట్టిన సొమ్ము ఏటి పాలు అవుతుందోనని భయపడిపోతున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు.

తుఫాన్ దాటికి గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా భారీగా కూర్చున్న వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్: 1077 సెల్ ఫోన్ నెంబర్: 9063211298 లను సంప్రదించాలని సూచించారు.

ఖమ్మంభద్రాద్రి జిల్లాల సరిహద్దుల్లో తుఫాన్ కేంద్రీకృతం అయింది.భద్రాద్రి జిల్లాకు 50 కి.మీ దూరంలో, ఖమ్మంకు 110 కి.మీ దూరంలో తుఫాన్ ప్రభావం ఉంది. మున్నేరుకు మొదలైన వరద నీరు .మున్నేరులో 19 అడుగులకు చేరిన నీటిమట్టం. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.

### రైతులకు మంత్రులు తుమ్మల, పొంగులేటి కీలక సూచనలు...

భారీ వర్షాలు, మెంథా తుఫాను తీరం దాటి, తుఫాను దిశ మార్చుకున్న నేపథ్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడి పలు సూచనలు చేశారు.

నిన్నటి రాత్రి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,రైతులు తమ పంటలను వర్షాల భారీ నుంచి కాపాడుకోవాలని, తొందరపడి పంటలను అమ్ముకోవద్దని, వరి కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కామేపల్లి మండలం లో 93.8 మిల్లీమీటర్ల, అదేవిధంగా సింగరేణి మండలంలో 91.3 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదయింది.

# వాగులో కొట్టుకుపోయిన డీసీఎం వ్యాన్..

**కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

మొంథా తుఫాను ప్రభావం కొణిజర్ల మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఓ లారీ డ్రైవర్ నిరక్ష్యమ్లే తన ప్రాణం పోయేలా చేసుకోవడమే కాక, అది చూసిన ప్రజలు సైతం కాపాడలేని హృదయ విధారక ఘటన కొణిజర్ల మండలం, అంజనాపురం గ్రామం వద్ద నిమ్మ వాగు వరద ఉధృతికి ఓ డీసీఎం వ్యాన్ లారీతో సహా డ్రైవర్ గల్లంతైన ఘటన బుధవారం చోటుచేసుకుంది . పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం. జూలూరు పాడు గ్రామంలో ప్రత్తి లోడు కిరాయి నిమిత్తం అశ్వారావుపేటకు చెందిన ఓ డీసీఎం వ్యాన్ లారీ, డ్రైవర్ బుధవారం ఉదయం బయలుదేరి వైరా, పల్లిపాడు ఏన్కూర్ రహదారి రోడ్డు మార్గం మీదుగా వస్తున్నా క్రమంలో మార్గమద్యంలో అంజనాపురం గ్రామ సమీపంలో గల నిమ్మ వాగు మొంథా తుఫాన్ ప్రభావంతో గత రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి రహదారి రైడ్డుపైకి ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో పల్లిపాడు.. ఏన్కూర్ హైవ్ రహదారి మధ్య రాకపోకలు నిలిచిపోయినాయి. కాగా అది గమనించిన సదరు డీసీఎం వ్యాన్ లారీ డ్రైవర్ నిరక్ష్యంగా వ్యవహరించి వాగు ప్రవాహం గుండా దాటించే ప్రయత్నం చేయగా కొద్ది దూరం వెళ్లే సరికి వరద ఉధృతికి కొంత భాగం నీటిలోకి మునగ సాగింది. ఐనా కూడా వెనక్కి పోనిద్దామనే ప్రయత్నం చేస్తుండగా, గమనించిన గ్రామస్తులు డ్రైవర్తో లారీ వదిలేసి బయటికిరమ్మని కేకలు వేసి వారించినా కూడా రాకపోవడతో అందరూ చూస్తుండగానే ఒక్కసారిగా డీసీఎం వ్యాన్తో సహా డ్రైవర్ కొట్టుకొని పోయి గల్లంతైనాడు.ఇట్టి లారీ డ్రైవర్ అశ్వారావుపేటకు చెందిన మురళి (వయసు సుమారు 30)గా గుర్తించడం జరిగింది.పోలీసులు గాలింపు చెర్యలు చేపట్టి కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ముగ్గురు మంత్రులు ఉన్నా ముందుపడని బ్రిడ్జి నిర్మాణం..?పల్లిపాడు ఏన్కూర్ రహదారి రోడ్డు మార్గంలో జన్నారం గ్రామం వద్ద నిమ్మ వాగు,పగిడేరు వాగులపై ఎన్నో ఏళ్ల క్రితం లో లెవల్ వంతెనలు (బ్రిడ్జి )నిర్మించగా, నేటికీ అదే గత్యంతరం..కావడతో కొద్దిపాటి వర్షం పడ్డా సుమారు పదిహేను గ్రామాలకు రెండుముడు రోజులపాటు రాకపోకలు నిలుస్తూ నిత్య నరకప్రయాణంగా దాపరించింది.హై లెవల్ బ్రిడ్జి నిర్మించి ఇట్టి సమస్యను పరిష్కారించండని వందల సార్లు ప్రజలు, ఆయా గ్రామాల నాయకులతో కలిసి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు ఇచ్చి, పత్రికా ప్రకటనల్లో మొర పెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదనడానికి జరిగిన ఘటనే సాక్ష్యం,అంటున్న ప్రజలు. కాగా నేడు జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా చిన్నపాటి బ్రిడ్జి నిర్మాణం ముందుపడకుండా, నిత్య ప్రమాదలకు నిలయంగా గొచరిస్తుందని ప్రజలు విమర్శిస్తూ ఆవేదన చెందుతున్నారు. వెంటనే సంబందిత అధికారులు, మంత్రులు స్పందించి పగిడేరు వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# నడి మధ్యలో నలుగుతున్న కార్పెంటర్లు!

**ఇల్లందులో ఆరుగురు వ్యాపారులకే లైసెన్స్**

**తాతా ముత్తాతల కాలం నుండి ఇదే వృత్తి కొనసాగిస్తున్న వడ్రంగులు**

**సుమారు 150 కుటుంబాల వరకు వృత్తితో జీవనోపాధి**

**టింబర్ డిపోలో తీసుకున్న ఆన్లైన్ పర్మిట్ తోనే డెలివరీ సౌకర్యం కల్పించాలని కోరుతున్న వడ్రంగులు**

ఇల్లందు రూరల్, ప్రభాతవార్త :

తాత ముత్తాతల కాలం నుండి వస్తున్న వృత్తితో వడ్రంగులు జీవన ఉపాధి పొందుతున్నారు. ఇల్లందు మండల వ్యాప్తంగా సుమారు 150 కుటుంబాల వరకు వడ్రంగి వృత్తితో జీవనోపాధి పొందుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇల్లందులో ఆరుగురికి మాత్రమే కార్పెంటర్ వ్యాపారం నిర్వహించుకునేందుకు గత ప్రభుత్వంలో లైసెన్సు మంజూరు చేసింది. వడ్రంగి వృత్తి కోసం టింబర్ డిపోకు వెళ్లి కర్రాలను తీసుకోవాలంటే కొనాలంటే కొనుగోలు చేయాలంటే లైసెన్స్ లేకపోవడంతో లైసెన్స్ ఉన్న వారిపై ఆధారపడుతున్నారు. ఖమ్మంలో ఉన్న టింబర్ డిపోలకు వెళ్లి ఇల్లందులో లైసెన్స్ కలిగి ఉన్న వారి పేరుమీద కొనుగోలు చేసి తీసుకురావాసి ఉంటుంది. అయితే ఇక్కడ మరో జిమ్మిక్కు ఏమిటంటే.. వీరు ఇతరుల లైసెన్స్ మీద కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలంటే లైసెన్సు దారుడికి ఫీట్ కు సుమారు రూ.250 నుంచి 300 వరకు సమర్పించుకోవాల్సి ఉంటుంది. స్వతహాగా కొనుగోలు చేసి తీసుకొద్దామంటే టింబర్ డిపోలో ఉన్నవారు లైసెన్స్ ఉంటేనే ఇస్తామని కరాకండిగా తెగేసి చెబుతున్నారు. ఇక చేసేదేమీ లేక కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ లైసెన్స్ లేనివారు మీరు విధిస్తున్న షరతులను ఒప్పుకుంటూ కాయ కష్టం చేసుకుని జీవనోపాధి సాగిస్తున్నారు.టింబర్ డిపో నుండి కర్రలను తీసుకొచ్చి లైసెన్స్ దారుడు కి ఫీట్ కు రూపాయలు చెల్లించి కస్టమర్లు ఇచ్చిన తేదీ వరకు కావాల్సిన సామాగ్రి వస్తువులను తయారు చేసి లాభపడతారా అంటే అదీ లేదు. ఆర్డర్ ఇచ్చి పూర్తయిన వస్తువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మరలా ఫారెస్ట్ అధికారుల వద్దకు వెళ్లాలని, అక్కడ అధికారులు పర్మిట్ రసీదు, లైసెన్సు తదితర వివరాలు పరిశీలిస్తారు. అన్ని సవ్యంగా ఉన్న ఇతర ప్రాంతాలకు తరలించేటప్పుడు చేయి తడపాల్సి వస్తుందని వీరి పరిస్థితిని చూసిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైసెన్స్ ఉన్న వ్యాపారులందరూ సిండికేట్ గా మారి వీరి వద్ద నుండి దండుకున్న డబ్బులను పంచుకుంటూ నెల తిరిగేసరికి లక్షలు అర్థిస్తున్నారు. ఇదంతా చూస్తే హిందీలో ఉన్న"చారన మురిగికో బారానా మసాలా"సామెత గుర్తుకొస్తుంది. ఎంతో కష్టపడి కస్టమర్ ఇచ్చిన ఆర్డర్ ను పూర్తి చేసి అప్పజెప్పాలి అంటే కార్పెంటర్ ఇన్ని అడ్డంకులు దాటాలి. కానీ దానిలో మిగిలేది మాత్రం అంతంత మాత్రమే. వేరే వృత్తి చేసుకోలేక ఉన్న వృత్తిలోనే కొనసాగుతూ కార్పెంటర్లు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేరు టింబర్ డిపోలో కొనుగోలు చేస్తున్న పర్మిట్ రషీద్ మీదనే ఇతర ప్రాంతాలకు డెలివరీ చేసే విధంగా చూస్తే కార్పెంటర్లకు ఖర్చు ఆదాయం తగ్గడంతో పాటు చేసిన కాయ కష్టానికి తగ్గ ఫలితం లభించే అవకాశం ఉంది.

# మోత మోగిస్తున్న మొంథా..

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులు తలపిస్తున్నాయి తుఫాన్ ప్రభావం జిల్లా పై తీవ్రంగా చూపిస్తోంది ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిందని చెప్పక తప్పదు.

### మోత మోగిస్తున్న మొంథా

మొంథా తుఫాన్ అంటే విరిసిన పువ్వు అని అర్థం. విరిసిన పువ్వు ఏ విధంగా తన సువాసనను వెదజల్లుతుందో అదే రీతిగా జిల్లా వ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావం కనబడుతోంది జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించడంతో ఇప్పటికే అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు లోతట్టు ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు పర్యవేక్షి స్తున్నారు. మొంత తుఫాన్ ప్రభావంతో రైతులు కుదేలు పడుతున్నారు. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి పత్తి పోలల్లోకి భారీగా వరద నీరు చేరడంతో పత్తి పంట మొత్తం తడిసి ముద్దయింది.

### ఆందోళనలో అన్నదాతలు

ఆరుకాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ కారణంతో పంట మొత్తం నేలమట్టం కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు వరి పంట పొట్ట దశలో ఉండటంతో తుఫాన్ కారణంగా వరిముక్కలన్నీ నేలకొరిగాయి అదే విధంగా వరి పొలాల్లోకి భారీగా నీరు చేరడంతో ఆ నీటిలో పంట మొత్తం నాని ఖరాబైపోయిందని అన్నదాతలు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. దీంతోపాటు పత్తి పంట మొక్కజొన్న కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఈసారి ఆశించిన మేరకు పెట్టుబడి రావని అన్నదాతలు మరింత దిగాలు చదువుతున్నారు తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ వేడుకుంటున్నారు.

### విస్తారంగా వర్షాలు

తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి గత రెండు రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో నూతన ప్రాంతాలని జలమయమయ్యాయి వాతావరణ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకటించడంతో బుధవారం విద్యాసంస్థలన్నీ బంద్ పాటించాయి. విద్యార్థులు అదేవిధంగా వృద్ధులు ఇళ్లలోనే ఉండాలని తుఫాన్ కారణంగా అనారోగ్య సమస్యలు గురి కాకుండా ఉండేందుకు అధికారులు ఇప్పటికే ప్రజలకు తగు సూచనలు చేశారు

# సింగరేణిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

వర్షం ప్రభావం మూలంగా అధికంగా వర్షపు నీరు గనుల్లోకి చేరటంతో రోజువారి జేవిఆర్ఓసీలో తీసే 20వేల టన్నులు బొగ్గు, లక్షా ఇరవై వేల క్యూబిక్ మీటర్ల ఓబికి, అలాగే కిష్టారం ఓసీ లో రోజువారి తీసే 8,000 టన్నుల బొగ్గు, 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. పై రెండు ఓసిల్లో తుఫాను ప్రభావం వలన 28 వేల టన్నుల బొగ్గుకు, లక్ష, 80వేల క్యూబెక్ మీటర్ల ఓవర్ బర్డెన్ కు బ్రేక్ పడినట్లు అధికారులు తెలిపారు. ఓసిల్లో వర్షపు నీరు చేరడంతో ప్రతిరోజు బొగ్గు రవాణా చేసే వాహనాలు సైతం ఎక్కడకక్కడ నిలిచిపోయాయి. గనుల్లోకి చేరిన నీరును పైపులుద్వారా నీటిని బయటకు పంపేందుకు ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు. ఎంవీ నరసింహారావులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ధంసలాపురం వాసి చిరంజీవికి డాక్టరేట్

ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త



స్థానిక ధంసలాపురం కొత్త కాలనీ కి చెందిన వంగూరి చిరంజీవి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాను సాధించారు. "స్కేలబుల్ ఏ ఐ: డిజైనింగ్ ఎఫిసియెంట్ మోడల్స్ ఫర్ బిగ్ డేటా అనలిటిక్స్ రిలేవంట్ ఫర్ ది ఎరా ఆఫ్ ఎవర్ గ్రోయింగ్ డేటా సెట్స్" అనే అంశంపై డా++ విక్రమ్ సింగ్ రాథోర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధన పత్రం తో ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన జె . యస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ సాధించినట్లు చిరంజీవి తెలియజేశారు. పట్టణం లో నీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ ఆచార్యునిగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవి డాక్టరేట్ సాధించడం తో కాలనీ వాసులతో పాటు స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, 21 వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డి అభినందించారు.

## చీటింగ్ కేసులో నలుగురు వ్యక్తులు అరెస్ట్




*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

చీటింగ్ కేసులో నలుగురు వ్యక్తులను భద్రాచలం పోలీసులు బుధవారం అరెస్టు చేసి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఏఎస్పీ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.... బూర్గంపహాడ్ మండలం సారపాక లోని భాస్కర్ నగర్ కు చెందిన భూక్య శ్రీరాములు అనే వ్యక్తి బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ షేక్ యాకుబ్ పాషా అనే ఎల్ఐసి ఏజెంట్ ద్వారా ఎల్ఐసి పాలసీ కట్టాడు. ఈ తరుణంలో శ్రీరాములు మరణించినట్లుగా నకిలీ మరణ ధ్రువపత్రాలను సృష్టించి ఎల్ఐసి పాలసీ యొక్క రూ.10 లక్షల నగదును క్లైమ్ చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన ఎల్ఐసి భద్రాచలం శాఖ బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ చీటింగ్ లో పాలుపంచుకున్న నలుగురు వ్యక్తులు అయిన ఎల్ఐసి ఏజెంట్ షేక్ యాకుబ్ పాషా, సారపాకలోని భాస్కర్ నగర్ కు చెందిన భూక్యరాధ , భూక్య శ్రీరాములు, భూక్య లక్ష్మణ్ లను అరెస్టు చేశారు. అదేవిధంగా రాయల దుర్గారావు, మరి కొంతమంది నిందితుల కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఏ ఎస్ పి తెలియజేశారు. ఏ ఎస్ పి వెంట సీఐ నాగరాజు, పట్టణ ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తికి శిక్ష ఏడేళ్లు జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్ కుమార్ ఓ వ్యక్తికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కు చెందిన పిప్పళ్ళ సుమంత ఫిర్యాదు ప్రకారం తన అక్క రాజేశ్వర్ కి డోర్నకల్ లో మండలం చిక్కుడు గ్రామానికి చెందిన కొలిపాక అశోక్ తో సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని ,వివాహం అయిన కొద్ది రోజులకు తన అక్క, బావ పాల్వంచ మండలం మంచి కంటినగర్ లో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని వారిద్దరికీ సంతానం కలరు. గత కొద్దిరోజులుగా ఆమె అక్క ఎదురింటిలో ఉండే మాచర్ల ఏసుబాబు తో ఫోన్లో అధికంగా మాట్లాడుచున్నదని తన భర్త పెద్ద మనుషులతో కూర్చోబెట్టి సర్దిచెప్పించి నారు. అయినప్పటికి ని తన భర్త అశోక్ , మాచర్ల యేసుబాబు తో తన భార్య తో మాట్లాడ్నడ మానేయమని చెప్పిన వినలేదని ,తన భార్యను తీసుకొని పోతానని మాచర్ల ఏసుబాబు అశోక్ తో చెప్పాడని ఆ అనుమానము తో 2019 నవంబర్ 5 న తన భార్యను రాడ్డుతో తలపై కొట్టగా రక్తం మడుగులో పడి ఉందని, సుమలత ఫోను చేసినప్పటికీ ఎవరు ఫోన్ ఎత్తనందునందున, తన అక్కకు తన బావకు ఏం జరిగిందని ఫోన్ చేసినప్పటికిని ఫోన్ ఎత్తనందున అశోక్ తమ్ముడగు శ్రీనాథ్ కు తెలుపగా అతను భూక్య కోటేశ్వరరావు అనే అతని పంపించి చూడగా తన అక్క రాజేశ్వరి రక్తపు మడుగులో ఉందని, తన బావ అశోక్ ఉరి పెట్టుకొని ఉన్నాడని, సుమలత వచ్చి చూసి తన అక్కను పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లి ట్రీట్మెంట్ చేపిస్తుండగా చని పోయినదని, మాచర్ల ఏసుబాబు పై పాల్వంచ టౌన్ పోలీస్ వారికి రిపోర్ట్ ఇవ్వగా అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ కేసు నమోదు చేయగా, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం.అబ్బయ్య, పి. నవీన్ లు దర్యాప్తు అనంతరం

## అంజనాపురం వాగులో పేట వ్యక్తి గల్లంతు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

ఏన్కూరు సమీపంలోని అంజనాపురం వాగుపై అశ్వారావుపేటకు చెందిన వ్యక్తివ్యాన్‌తో గల్లంకైతెన విషాద సంఘటన బుధవారం చోటు చేసుకుంది.



మండలంలోనినారం వారిగూడెం గ్రామానికి చెందిన మనుగొండ వెంకటముత్యంకు చెందిన డిసిఎంవ్యాన్‌పై పేట మున్సిపాలిటీ పరిధిలోని మారుతీనగర్ కాలనీకి చెందినఆరేపల్లి మురళి అనే డ్రైవర్ కిరాయికి వెళ్ళాడు. మొంథాతుఫాన్ ప్రభావంతోఅంజనాపురం వద్ద గల నిమ్మవాగు ఉదృతంగా ప్రవహిస్తుండగా స్థానికులు చెబుతున్నప్పటికి డ్రైవర్ డిసిఎం వ్యాన్‌ను ముందకు పోనిచ్చాడు. దీంతోవాగు ఉధృతికి అదుపుతప్పి వ్యాన్‌తో సహ కొట్టుకుపోయిన మురళి ఆచూకి లభ్యం కాలేదు. దీంతో మారుతీనగర్ కాలనీలో విషాదం అలముకుంది.

## పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



*.కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాత వార్త:*

మండల పరిధిలో లాలాపురం తీగలబంజారా గ్రామాల వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం



సందర్శించారు. అనంతరంకొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను ఎన్డిఆర్ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న బస్టాండ్ సెక్యూరిటీ గార్డ్



*వైరా టౌన్ అక్టోబర్ 29 (ప్రభాత వార్త)*

వైరా బస్టాండ్ లో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పలు ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే వైరా బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న సదరు సెక్యూరిటీ గార్డ్ పోలీస్ యూనిఫామ్ వేసుకుని కొంతమంది ప్రయాణికుల మీద దురుసుగా ప్రవర్తించడం అసభ్యకరంగా మాట్లాడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేను పోలీస్ అనే టైపులో తన తీరు చూసి గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇతను తీరుకు పోలీసులాగా మాట్లాడుతూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇతనిపై తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముత్యాలమ్మనగర్ పంచాయతీలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు మాలెం శ్రీనివాస్ (40) రోజు వారి కూలిగా జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై తరచూ భార్య దుర్గాదేవిని వేధిస్తుండటంతో ఆరు నెలల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. మద్యానికి మరింత బానిసైన శ్రీనివాస్ ఇద్దరు పిల్లలను హాస్టల్లో చేర్పించాడు. క్షణికావేశంలో ఈ నెల 28న తలుపులు గడియ పెట్టుకుని ఇంట్లోని ఫ్యాన్ పైప్ కి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకుని సంఘటనా స్థలాన్ని ఎస్సై శ్రవణ్ కుమార్ పరిశీలించగా, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెంది నట్లు గుర్తించారు. మృతుని భార్య దుర్గాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## నేరాలు-దారుణాలు

## మృతి చెందిన పాస్టేట్ చైర్మన్ చిరంజీవికి నివాళులర్పించిన బిషప్, పాస్టర్లు

*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*



అనారోగ్య కారణాలతో మృతి చెంది పాస్ట్రేట్ చైర్మన్ రెవ.దార చిరంజీవికి వారి స్వగ్రామమైన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో డోర్నకల్ బిషప్, 40 మంది చర్చి పాస్టర్లు పూలమాలవేసి మంగళవారం నివాళులర్పించారు. డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ ఆర్ టీ.రెండ్ డాక్టర్ పద్మారావు, డోర్నకల్ అధ్యక్ష మండలం, ఖమ్మం గ్రూపులో పనిచేస్తున్న పాస్టర్స్ 40 మంది నివాళులర్పించారు. చిరంజీవి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిరంజీవి పరిచర్య చేసిన ఖమ్మం గ్రూప్ నుండి 1000 మందికి పైగా సంఘస్తులు కూడా పాల్గొని సంతాపంతెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం..

*.!కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాత వార్త :*



మండల పరిధిలో లాలాపురం వద్ద పగిడేరు వాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఓ ఇద్దరు వ్యక్తులు పోలుసులు చెప్తున్నా కూడా బైక్ పై వాగు దాటే ప్రయత్నం చేస్తుండగా, వాగు ఉదృతికి కొట్టుకుపోతుంటే, అదే సమయంలో నిమ్మవాగు దగ్గర డీసీఎం వ్యాన్ ఘటన దగ్గరికి వెళ్తున్న రెస్క్యూ టీమ్ వారు అందుబాటులో ఉండి కాపాడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. అదే నిమిషం ఆలస్యమై ఉంటే వ్యాన్ డ్రైవర్కి పట్టిన గతే పట్టేదని ప్రజలు, పోలుసులు హెచ్చరించి, అపాయం ఉందని తెలిసి కూడా మితిమీరిన అత్యుత్సాహం ప్రదర్శించడం వల్లే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



*కారేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త*

ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ మూడు జ్యోతి అత్త జమిలి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే లవుడియా రాముల నాయక్ బుధవారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ. కార్యక్రమంలో మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావురిశ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ పాండే నాయక్ , పెద్ద పోయిన ఉమా శంకర్, భాగం రూప నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్ నాయక్, బానోత్ బన్సిలాల్, బానోత్ పద్మా రాందాస్, పద్మా మోహన్, సొసైటీ డైరెక్టర్ మర్స గట్ల రోశయ్య, మండల నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్ నాయక్, భూక్యా మోతిలాల్, హనుమంతు, భూక్యా ప్రసాద్, జల సాంబ, కిట్టు తదితరులు పాల్గొన్నారు

# మాదారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*ములకలపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

మాదారంలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు సహా మొత్తం ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు దాడి జరిపి రూ. 5,150 నగదు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోడు సాగు భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదు

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం నందులచెలక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ జనరల్ బాడీ సమావేశం శాఖ కార్యదర్శి సోయం కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య మాట్లాడుతూ.. తెల్లం తిరుపతిరావు గత 40 సంవత్సరాల నుండి పోడు సాగు చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఫారెస్ట్ అధికారులు చిత్రహింసలు పెడుతూ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్న అరెస్టు అధికారులకు వారి జోలికి వస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అటవీ హక్కుల గుర్తించటం 2006 ప్రకారం సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని అన్నారు.కార్యక్రమంలో సోయం చిట్టిబాబు, ముద్ద రాజు ,వర్సా సీతమ్మ, తెల్లం తిరుపతిరావు, బాపనయ్య, నాగేశ్వరరావు, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీంకు అండగా మిత్రులు, సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలి ఆర్థిక సాయం...



**బూర్గంపహాడ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంకు చెందిన ఎస్.కె ఖాసీం కి అనారోగ్య కారణంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబానికి వైద్య ఖర్చులు భారమై బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంజనాపురం గ్రామానికి చెందిన ఖాసిం మిత్రులు రూ.12000, సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సునీత రూ. 6500 మొత్తం 18500 రూపాయలను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులకి అందజేసి ఖాసిం ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు తుల్లుబెళ్ళ సునీత, తేజవత్ గాంధీ, బాణావత్ అశోక్ కుమార్, భూక్యా ఆనందరావు, భూక్యా హేంలాల్, బాణావత్ పంతులు, బోడా అశోక్, బోడా దిలీప్, తేజవాత్ భాస్కరరావు, సంపత్ లు ఉన్నారు.

# 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక జేఏసీ తోనే జరపాలి

## - 13వ వేతన ఎల్ టి ఏ పెండింగ్ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి

## - జాయింట్ లేబర్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులకు వినతి



**సారపాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
సారపాక ఐ టి సి పి ఎస్ పి డి లో త్వరలో జరగబోయే 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ తోనే జరిపించాలని వరంగల్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి రాజేంద్రప్రసాద్, ఖమ్మం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి లకు బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కాంట్రాక్టు కార్మికుల జేఏసీ అందించారు. 13వ వేతన ఒప్పందం ఎల్ టి ఏ పెండింగ్ కాపీని పెండింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత 13 వేతన ఒప్పందాలలో తమకు అవసరమైన వేతనాలు తమ సమస్యల పై పూర్తిస్థాయిలో పట్టించుకోలేదని తెలియజేశారు. తమకు రావలసిన న్యాయమైన తమ సంక్షేమం వేతనాలు ఆశించిన స్థాయిలో ఇవ్వలేదని వివరించారు. ప్రస్తుత గుర్తింపు సంఘానికి తమకు ఎటువంటి సంబంధం లేదని 13వ వేదన ఎల్ టి ఏ కాపీ గుర్తింపు సంఘాన్ని అడిగిన యాజమాన్యాన్ని అడిగిన తమకు ఇవ్వలేదని 13వ వేతన ఒప్పందం సమస్యలే పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించలేదని తాము జేఏసీగా ఏర్పడి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసమే వినతి అందిస్తున్నామని పేర్కొన్నారు. సుమారు 2000 మంది కాంట్రాక్ట్ కార్మికుల అంతకాల సేకరణతో వినతిపత్రం అందించామని14వ వేతన ఒప్పందం తమ సమక్షంలో జరగాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కోకన్వీనర్ సాని కొమ్ము రామచంద్రారెడ్డి, సభ్యులు వీరన్న ,సతీష్ ,వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**బూర్గంపహాడ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సన్ ఇన్సిస్టిట్యూట్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండిలో బుధవారం నిర్వహించిన శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరాన్ని తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మొత్తం 360 మందికి పరీక్షలు పూర్తి చేశారు. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, ఇరవెండి మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, డా రవిశంకర్, డా శ్రావణ్ కుమార్ మార్, డా ప్రభాకర్, డా రేణుక, డా ప్రవళిక, మేనేజర్లు లక్ష్మణ్, బిందు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు మంజూరు చేయాలి



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం జడ్.వీరభద్రపురం టు కొమరం వారి గుంపు సిసి రోడ్డు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కొమరం చంటి మాట్లాడుతూ ... జెడ్.వీరభద్రపురంలోని తెల్లం రాంబాబు ఇంటి నుంచి కొమరం వీరయ్య ఇంటి వరకు 1500 మీటర్లు పొడవు సీసీ రోడ్ మధ్యలో రెండు కల్వర్టులు ఏర్పాటు చేయడం వల్ల 80 కుటుంబాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన వారమవుతామని, ప్రతిరోజు అను నిత్యం రైతులు నిరంతరం నానా ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తుంటారని, రోడ్డు సౌకర్యం బాగాలేక కొమరం వారి గుంపు కణితివారి గుంపుకు సంబంధించినటువంటి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, తక్షణమే ప్రభుత్వ అధికారులు కలగజేసుకొని సీసీరోడ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీ మొత్తంలో బ్లీచింగ్ పౌడర్ జల్లించాలని, వీధిలైట్లు మొత్తం వెలిగే విధంగా చూడాలని కోరారు.ఈ సమావేశంలో చిట్టిబాబు,నరసింహారావు, భద్రమ్మ, గంగమ్మ,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.




# పీఆర్‌టీయూ రాష్ట్రకార్యదర్శిగా తోటమల్ల సురేష్ బాబు నియామకం



**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**
ప్రోగ్రెసివ్ టీచర్స్ రికగ్నైజ్డ్ యూనియన్ (పీఆర్‌టీయూ) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శిగా భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల సురేష్ బాబు ను నియమితులయ్యారు. ఈ మేరకు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఫుల్గమ్ దామోదర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ బుధవారం నియామకపు ఉత్తర్వులు విడుదల చేసారు.సురేష్ బాబు1998 లో ఉపాధ్యాయుడిగా నియామకమైన నాటి నుంచి గత 27 సంవత్సరాలుగా పీఆర్‌టీయూలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు .ప్రస్తుతం సురేష్ బాబు చర్ల మండలం తేగడలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూలు అసిస్టెంటు ఫిజికల్ సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. .ఈ సంధర్భంగా సురేష్ బాబు మాట్లడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పచెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు .తనను రాష్ర కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు ఫుల్గమ్ దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షంగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబును నియమించటం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస రావు,కె.వి.రమణ,రాష్ట్ర నాయకులు బత్తుల శ్రీను,సీహెచ్ వేణు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పి.నరసయ్య ,ప్రభాకర్,చర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ ,వీరభద్రం భద్రాచలం మండల అధ్యక్ష ,కార్యదర్శిలు బి.కృష్ణ టి.రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

# అయ్యప్ప భక్తి మార్గం సేవా భాగ్యం

## -తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ప్రతి బుధవారం జరుగుతున్న నిత్య అన్నదానం కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకున్న ఆయన భక్తులకు స్వయంగా అన్నం వడ్డించి సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. అన్నదానం అన్నది దైవ సేవల్లో శ్రేష్ఠమైనదని, అన్నదాత సుఖీభవ అనే దైవ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అనేక మందికి ఆకలి తీర్చటం ద్వారా పుణ్యఫలితాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.భక్తి వినయం నియమాచరణలతో సాగేదే అయ్యప్ప మార్గమని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండల దీక్ష, అయ్యప్ప స్వామి భక్తి మార్గం సద్గుణాల పెంపు, సహనం,సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన గుర్తుచేశారు. శబరిమల యాత్ర మనోనిగ్రహం, క్రమశిక్షణ, భక్తి అనే మూడు విలువల సమ్మేళనం అని వివరించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరహర స్వామీ శబరిమలయ్యా నినాదాలతో దేవాలయ పరిసరాలు మ్రోగిపోయాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి విచ్చేశారు.ఈ సేవా కార్యక్రమం నిర్వహణలో దేవాలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాల దీక్ష స్వాములు పాల్గొన్నారు .భక్తులు కీలక పాత్ర పోషించారు . ప్రతి వారమూ భక్తుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం

- బస్తీలు, పల్లెల్లో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా జరపాలి
- ప్రజాక్షేత్రంలో ఉండి విస్తృతంగా ప్రచారం చేపట్టాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :




సిపిఐ వందేళ్ళ పూర్తిచేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, బస్తీ నుంచి దండుగా కదలాలని, అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో జరిగిన కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా, ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సిపిఐ చరిత్ర నేటితరానికి ఆదర్శనంగా ఉండేలా మండల, గ్రామ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించాలని, వందేళ్ల ఉత్సవాలు సిపిఐ ఆలోచనలను, విలువలను కొత్త తరం వరకు తీసుకెళ్లే అవగాహన కార్యక్రమాలుగా మలవాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26వరకు పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు. వందేళ్ల సిపిఐ ఉత్సావాలను వేదికగా చేసుకొని కార్మికులు, కూలీలు, రైతులు, ఉద్యోగులు, యువత, మహిళల సమస్యలపై విస్తృత చర్చలు, సదస్సులు, ర్యాలీల ద్వారా ప్రజా చైతన్యం పెంచాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలని, సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సమావేశంలో మర్రి గోపి కృష్ణ, మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, రమణమూర్తి, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో స్ట్రక్చర్ మీటింగ్

రుద్రంపూర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్లో యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ పాల్గొని, ఐఎన్ టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పలు అంశాలు ప్రతిపాదించారు. సత్తుపల్లి డిస్పెన్సరీ నందు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మహిళా ఉద్యోగులకు గైనకాలజిస్ట్ లేడీ డాక్టర్ ఏర్పాటు చేయాలని,కొత్తగూడెం ఏరియాలో ఉన్న సోలార్ ప్లాంట్ నందు సింగరేణి సంస్థ నుండి సూపర్వైజర్ మరియు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు మ్యాన్ పవర్ మరియు ప్లేడేలు పెంచే ఏర్పాటు చేయాలని , కొత్తగూడెం ఏరియా నుండి సత్తుపల్లి వరకు ఏరియా వర్క్ షాప్ ఆధ్వర్యంలోనే రిపేరింగ్ వర్క్ చేయడం జరుగుతుంది, కావున ప్రొడక్షన్ అంతరాయం అవకుండా ఉండేందుకు తగిన మ్యాన్ పవర్ మరియు ప్లే డేలు పెంచే విధంగా చూడాలని కోరారు. జీ.కే ఓసిపి నుండి గతంలో సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ మీద పంపిన ఉద్యోగులను మరల వీ.కే ఓ. సి.పి, మైన్ కు రిటర్న్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని,జి.ఎం ఆఫీస్ నందు క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలి, ఏరియాలో ఉన్న డిపార్ట్మెంట్స్ లకు జి.ఎం ఆఫీస్ నుండి (ఏరియా వర్క్ షాప్) (సివిల్) (వీ.టి.సి), (ఎస్.ఎన్.పి.సి) లకు క్యాంటీన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, సత్తుపల్లి జే.వి.ఆర్, ఓపెన్ కాస్ట్ , కిష్టారం ఓపెన్ కాస్ట్ నందు ఆఫ్ లోడింగ్ లో పనిచేయుచున్న ఓవర్ మెన్ లకు నైట్ షిఫ్ట్ చార్జింగ్ అలవెన్స్ ఏర్పాటు చేయాలని, పివికే 5తీ షాఫ్ట్ నందు సీ.ఎం డిస్ట్రిక్ నందు వర్కింగ్ ప్లేస్ లో వెంటిలే షన్ ప్రాబ్లం ఉంది, ఎయిర్ డక్ట్స్ ప్రాబ్లం ఉంది, డి వాటరింగ్ కాక ప్రాబ్లం ఏర్పడుతుంది, మ్యాన్ రైడింగ్ ను అన్ని షిఫ్ట్ లలో పూర్తిస్థా యిలో నడపడం లేదు ఎఫ్.ఎస్ 1 బెల్టు, ఎఫ్.ఎస్ 2 బెల్టు వెంబడి వెంటిలేషన్ మెరుగుపరచాలని,కొత్త సర్కులర్ ప్రకారం డిపెండెంట్ ఉద్యోగాలు ఉద్యోగుల చెల్లెలకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,జేవిఆర్ సిహెచ్ పి నందు ఉన్న సైలో బంకర్ లిఫ్ట్ పనిచేయడం లేదు, దాని ప్లేస్ లో కొత్తది ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియా లోని పాత జి. ఎం ఆఫీస్ నుండి రుద్రంపూర్ వచ్చే హైవే పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ ఏరియా లో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని, స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో ముఖ్యమైన అంశాలను పెట్టడం జరిగింది, కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి నుండి ప్రొడక్షన్ ఎక్కువ వస్తున్నందున స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా చూడాలని, ఇదివరకు అడగడం జరిగింది అదేవిధంగా ఇప్పుడు కూడా ఇన్సెంటివ్ గురించి మాట్లాడడం జరిగింది, అలాగే పాత జిఎం ఆఫీస్ లో ఉన్నటువంటి క్లీనింగ్ సంబంధించిన సమస్యలపై అలాగే పి.వి.కే 5బి షాఫ్ట్ నందు ఉద్యోగుల ప్రమోషన్స్ మరియు టెక్నీషియన్స్ ట్రాన్స్ఫర్స్, ఇతర సమస్య లపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కమిటీ సభ్యులు నాగార్జున పాల్గొన్నారు.

## మొంథాతో అప్రమత్తంగా ఉండాలి

- సూచనలు చేసిన విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్

కొత్తగూడెం అక్టోబర్ 29 ప్రభాతవార్త:

మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, గొట్టిముక్కుల మహేందర్ స్పష్టం చేశారు. భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక కాబట్టి విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు: 1.వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు తాకకండి. 2.ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం ఇవ్వండి. 3.తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి. 4.పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి. 5.పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి. 6.విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి. 7.వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకండి.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశంలో అధికారులు

రుద్రంపూర్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దిశా నిర్దేశంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ – 2025 ను 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు సింగరేణిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారంలో ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగులలో నైతిక విలువలు, పారదర్శకత, అవినీతి నివారణ పై అవగాహన పెంపొందించడం. ఈ క్రమంలో సింగరేణిలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, అతిథి ఉపన్యాసాలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.సింగరేణి సంస్థలో విజిలెన్స్ అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంలో, సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, అధ్యక్షతన మాజీ సి ఎండి ఏ.పి.వి.ఎన్. శర్మ బుధవారం సింగరేణి భవన్, హైదరాబాద్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హైబ్రిడ్ మోడ్‌లో ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. ఆయన తన ప్రసంగంలో "విజిలెన్స్ అనేది కేవలం విధి కాదు, అది ప్రతి ఉద్యోగి యొక్క నైతిక బాధ్యత" అని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ పనిలో పారదర్శకతను పాటించడం, నైతిక విలువలను కాపాడుకోవడం, అవినీతి నివారణలో చురుకుగా పాల్గొనడం ద్వారా సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే, విజిలెన్స్ అనేది కేవలం ఒక విభాగం బాధ్యత కాకుండా, ప్రతి ఉద్యోగి యొక్క వ్యక్తిగత కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా కు చెందిన అందరూ ఎగ్జిక్యూటివ్‌లు, ఉద్యోగులు జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తో పాటు ఎస్ ఓ టు జీఎం జివి కోటి రెడ్డి, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, డీజీఎం (పర్సనల్) జి వి మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అధికారయాంత్రంగం అప్రమత్తంగా ఉండాలి

- ముందస్తు జాగ్రత్త చర్యలతో నష్టాన్ని నివారించండి
- సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు భాగస్వామ్యం కావాలి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



మొంథా తుఫాన్ ప్రభావంతో భద్రాది జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, ప్రజారోగ్య, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పలు సూచనలు అందించారు. భారీ వర్షాలతో తీవ్రమైన నష్టం వాటిల్లె పరిస్థితులు ఉన్నందున అట్టి నష్టాన్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసు కొన్ని నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజాక్షేత్రంలో అంటూ ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు. భారీ వర్షాలతో ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న ప్రజలను నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని. సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొనాలని సూచించారు, ప్రజల సైతం అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాల గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## అమ్మవారి ఆలయంలో అన్నదానం

రుద్రంపూర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

బుధవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని రామవరం సివిల్ మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, ఈ కార్యక్రమంలో సివిల్ ఏజీఎం రామకృష్ణ, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సివిల్ ఇంజనీర్ రాజారాం, వర్క్ షాప్ ఇంజనీర్ ఏ.ఉపేందర్ బాబు, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్స్ హెచ్.ఓ.డి.లు అధికారులు, ఐఎన్టియుసి, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ సకినాల సమ్మయ్య ఎం. కొమురయ్య, సిహెచ్ కుమార్, ఫిట్ కార్యదర్శి ఐఎన్టియుసి మల్లికార్జున్, భాను కమల్, సూపర్వైజర్స్ షబ్బీర్, రామాచారి నాయకులు,పవన్ కుమార్, రామ్ శంకర్,రహీం పాషా, చిట్టీ బాబు, ఏడుకొండలు, ప్రదీప్, జగదీష్ లెనిన్ బాబు, కుమార స్వామి, కొమరయ్య, బొమ్మ కంటి శ్రీను ముత్తయ్య దసరత్ పాసి, బి.ఎం.ఎస్,నాయకులు,ఫిట్ కార్యదర్శిలు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఆల్ కమిటీ మెంబర్స్, డిఎల్ఆర్ కార్మికులు,మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ సొసైటీ ద్వారా 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు...


## - సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా మండలం పరిధిలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయనున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మండల పరిధిలోని రెడ్డిగూడెం (ప్రభాత్ నగర్), కారేగట్టు, సోముల గూడెం, నాగారం, మున్సిపాలిటీ పరిధిలోని పేటచెరువు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ సంవత్సరం వరి ధాన్యం సాధారణ రకం 2,369రూ,ఏ గ్రేడ్ రకం 2,389 ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500రూపాయలు బోనస్ ఇవ్వనున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. పాల్వంచ సొసైటీలో కార్యదర్శిగా(సీఈవో) గా పనిచేస్తున్న జి. లక్ష్మీ నారాయణ (శ్రీను) బూర్గంపాడు సొసైటీ కి బదిలీ అయ్యారు. పాల్వంచ నూతన కార్యదర్శిగా బత్తిన వెంకటప్రసాద్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు పాలకవర్గం సభ్యులు సిబ్బంది లక్ష్మీ నారాయణ ను శాలువా బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి



కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరభన సీతారాం బాబు, భూక్య కిషన్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, కార్యదర్శులు బివి ప్రసాద్, జి లక్ష్మీ నారాయణ, ఏ ఈ ఓ అఋరిక, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# తీవ్ర తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల్లో మోంథా తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని రెండు రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా పై తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండటం వలన ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు 60 సంవత్సరాలు దాటిన వారు పిల్లలు ఏదైనా అత్యవసరమైన పని ఉంటే తప్ప బయటకు రావద్దని అన్నారు. వాతావరణ పరిస్థితుల వివరాలు అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. భద్రాద్రి జిల్లాలో వరి ధాన్యం కోతకు వచ్చినప్పటికీ తుఫాన్ నిలిచేంతవరకు రైతులు కోతలు కోయవద్దన్నారు. రైతులు పత్తి, మక్కలు పంటలు వేయడం వలన తుఫాను వలన తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు పంట నష్టాలను అంచనా వేయాలని కొత్వాల కోరారు.

# జూలూరుపాడులో పొంగిన వాగులు, వంకలు

## - గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం

## - మండలంలో 30.8 మి.మీ వర్షపాతం నమోదు

## - దెబ్బతిన్న పత్తి, మిరప, కూరగాయల పంటలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:



తుఫాను కారణంగా గత రెండు రోజులుగా మోస్తరు నుంచి భారీ వర్షం కురవడంతో పాటు చల్లటి ఈదురు గాలులు ప్రజలను ఇబ్బందులకు గురిచేసాయి. బుధవారం భారీ వర్షం కురవడంతో మండలంలో 30.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీని కారణంగా మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లాయి. జడలచింత గ్రామం వద్ద తుమ్మల వాగు, అన్నారుపాడు గ్రామం వద్ద చిన్నవాగు, గుండ్లరేవు, బేతాళపాడు గ్రామాల వద్ద పెద్దవాగు, పడమట నర్సాపురం గ్రామం వద్ద తుమ్మలవాగు,



వాగొడ్డుతండా వద్ద ఎర్రవాగు, సూరారం గ్రామం వద్ద రాళ్లవాగులకు వరద పోటెత్తింది. వాగుల పరివాహక ప్రాంతమంతా జలమయం కావడంతో ఆ ప్రాంతంలో రైతులు సాగుచేసిన పంటలకు వరద తాకిడికి తీవ్రంగా నష్టం జరిగింది. వాగుల వంతెనల పైనుంచి వరద ప్రవహించడంతో దాదాపు మూడు గంటలకు పైగా ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భారీ వర్షంతో పాటు బలమైన గాలులకు పత్తి, మిరప, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో తీవ్ర నష్టం జరిగింది. తుఫాను కారణంగా మండల యంత్రాంగం ముందుగానే తగు చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమైంది. తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, సిబ్బంది, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, సిబ్బంది, ఎంపీడీవో అజయ్, ఎంపీఓ తులసిరామ్, సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, పలు శాఖలకు చెందిన యంత్రాంగం ఆయా గ్రామాల పరిధిలో ఉన్న వాగులు, వంకల వరద ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. జడలచింత, అన్నారుపాడు, గుండ్లరేవు, పడమట నరసాపురం వాగొడ్డుతండా, కాకర్ల గ్రామాల సమీపంలో ఉన్న వాగుల వద్ద ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రాకపోకలు నిలిపివేసేందుకు తగు చర్యలు చేపట్టారు.

# యాచకుల ఆకలి తీర్చిన జెపిఆర్ ఫౌండేషన్

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:



కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంతాల్లో వర్షం కారణంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఆశ్రయం పొందిన యాచకులు ఆకలితో అలమటిస్తున్న నేపథ్యంలో జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం భోజన సదుపాయం కల్పించి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇదువుల రాజు మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా యాచకులు ఆకలితో బాధపడుతున్న విషయాన్ని గమనించామని, మానవతా దృక్పథంతో వారి ఆకలి తీర్చేందుకు తమ వంతు కృషి చేశామని అన్నారు. సమాజంలో ఆపదలో ఉన్నవారికి ఎంతో కొంత సహాయం చేసే ప్రయత్నం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# రేపు మెగా రక్తదాన శిబిరం

## -సీఐ నాగరాజు

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్ పోలీస్ శాఖ అక్టోబర్ 31న శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బుధవారం పట్టణ సిఐ ఎం.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదిస్తుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో యువత,విద్యార్థులు,ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు

## - రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా తమ పిల్లలకు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచుకోవాలని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే భారీ వర్షాలు పడుతున్న సమయంలో ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ పరికరాలు టీవీ, ఫ్యాన్ ఫ్రిజ్లను ఆఫ్ చేసుకోవడం మంచిదని శిధిల భవనాల చెట్ల కింద విద్యుత్ స్తంభాల ప్రక్కన నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ఎమర్జెన్సీ మెడికల్ కిట్ ప్రక్కనే ఉంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల దృశ్య చిన్నపిల్లలకు ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు..



# ఖమ్మం నుంచి డోర్నకల్ రాకపోకలు బంద్

## - విఆర్ బంజర వద్ద పొంగి ప్రవహిస్తున్న బుగ్గ వాగు

**రఘునాథపాలెం అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మెంత తుఫాను వల్ల గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రఘునాథపాలెం మండలం ఖమ్మం వయా పాపటపల్లి నుంచి వి ఆర్ బజార్ మీదుగా డోర్నకల్ వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ఆ వైపు గుండా వరద ఉధృతి తగ్గేవరకు అటువైపుగా ప్రయాణించకూడదని రఘునాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ప్రయాణికులను సూచించారు. మొన్థా తూఫాను దృష్ట్యా గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మండల రిధిలోని వివిధ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో, వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు ఆదేశించారు..



# వచ్చేనెల 10 వరకు గడువు..

**కొత్తగూడెం అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి బుధవారం అధికారికి విడుదల ప్రకటన చేశారు జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ విఫరీ కోర్సుల్లో చేరికల కోసం ఈనెల 18 నుండి వచ్చే నెల పదో తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# తుఫానుతో అప్రమత్తమైన యంత్రాంగం

**- ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం**

**చూపాలని సిపిఎం రాస్తారోకో**

**- తక్షణ చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

మధిర అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ ప్రభావంతో మధిర నియోజకవర్గం లో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు పంట పొలాలుజలమయమయ్యాయి. నియోజకవర్గంలో అత్యధికంగా బోనకల్ మండలంలో 23 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, మధిర పట్టణం మండల పరిధిలో ఇతర మండలాలలో 15 నుంచి 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో పాటు నియోజకవర్గం కృష్ణ బేసిన్లో ఉండడంతో తుఫాను ప్రభావం నియోజకవర్గం పై పెద్ద ఎత్తున పడిందని చెప్పవచ్చు. కాగా ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుగా గలిగిన మధిర నియోజకవర్గం కు చెందిన అధికార యంత్రాంగం కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తుఫాను ప్రభావం పరిస్థితులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. చెరువులు వాగులు వైరా మున్నేరు కట్టలేరు నదుల పరిసర ప్రాంతాల ప్రజలకు పరిస్థితులపై అప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలను రైతాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా వరద ముంపుతో రాకపోకులకు సమస్యలు ఏర్పడే చింతకాని బోనకల్ మధిర మండలం కృష్ణాపురం మాటూరు తదితర గ్రామాల్లో పోలీస్ యంత్రాంగం బందోబస్తు నిర్వహిస్తూ వాహనదారులను ప్రజలను అప్రమత్తం చేసింది. బుధవారం రాత్రి గురువారం భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మధిర పట్టణంలో ముంపుకు గురయ్యే హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీ ప్రాంతాల ప్రజలను ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు ఆ ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరకుండా మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, పట్టణ సీఐ దోమల రమేష్ డి ఈ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా పాటిబండ్ల సత్యంబాబు ఎర్రగుంట రమేష్ శంషు తదితరులు కాలనీ ప్రజల తో కలిసి జెసిబిల సాయంతో చర్యలు చేపట్టారు. అత్యవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని అధికారుల ఆదేశాలతో తీసుకోవడం జరుగుతుందని వారు వెల్లడించారు. కాగా కృష్ణనది బేసిన్ పరివాహక ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గ పరిధిలో గడిచిన పక్షం రోజులుగా అడపాదడప కురుస్తున్న వర్షాలతో పాటు ప్రస్తుతం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో పత్తి మిరప వరి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఇదిలా ఉండగా ఇప్పటివరకు ఇబ్బందులు తలెత్తలేదని పూర్తిస్థాయిలో



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అధికార యంత్రాంగం తో మండలాల పరిధిలోని అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకొని అవసరమైన చర్యలు చేపట్టే విధంగా పరిరక్షణ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**- సిపిఎం రాస్తారోకో:**

వర్షాలు కురిస్తే ముంపుకు గురయ్యే ముస్లిం కాలనీ ఎంప్లాయిస్ కాలనీ హనుమాన్ కాలనీ ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. తుఫాను ప్రభావంతో కాలనీలలో వరద నీరు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితులపై స్థానికులు ఇచ్చిన సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పడకంటి మురళి శీలం నరసింహారావు పాపినేని రామ నరసయ్య మంద సైదులు తదితరులు కాలనీల వాసులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ పట్టణ సీఐ వారికి నచ్చ చెప్పడంతో రాస్తారోకోను విరమించారు. కాలనీకి చెందిన కొంతమంది ఆక్రమణలకు పాల్పడడంతో పాటు కాలువల మరమ్మత్తులు ఇతర పనులను చేయకుండా అడ్డుకోవడంతోనే ఈ సమస్య తెలెత్తిందని కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ వెల్లడించడం గమనార్హం. అప్పటికే ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను చక్కటి చర్యలు చేపట్టిన అధికారులు కాంగ్రెస్ నాయకులు కాలనీకి చెందిన ప్రజలతో కలిసి పనులు పూర్తి చేశారు.



## మొంథా తుపాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ వడ్డేపల్లి మురళి**



ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 29:

మొంథా తుపాన్ ప్రభావంతో వర్షాలు, ఈదురుగాలులు విస్తృతంగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – తుపాన్ కారణంగా బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు పాత ఇళ్లు, పాత గోడలు, చెట్ల కింద వంటి ప్రమాదకర ప్రదేశాలలో ఉండరాదని హెచ్చరించారు. విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని, కరెంట్ స్తంభాలను తాకరాదని, వర్షం సమయంలో పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే వర్షాలు, గాలులు తీవ్రంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకుండా, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించడం ప్రమాదకరమని పేర్కొంటూ, అవసరమైతే సురక్షి త ప్రదేశాలకు తరలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులలో 100 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, తల్లిదండ్రులు పిల్లలను బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ వడ్డేపల్లి మురళి ప్రజలను కోరారు.

## బోనకల్‌లో వాన బీభత్సం..

**బోనకల్, ప్రభాతవార్త:** మీంథ తుఫాన్ ప్రభావంతో బోనకల్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి దీంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి రోడ్ల వెంట వర్షపు నీరు భారీగా ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మీరు నిల్వ ఉండడం వలన వాహనదారులు పాదచారులు కష్టాలు పడుతున్నారు. వర్షం పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



## ఉప్పొంగిన చిన్నబీరవల్లి పెద్ద వాగు

**- స్తంభించిన జనజీవనం**

బోనకల్, ప్రభాతవార్త :

బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి పెద్దవాగు మొంథా తుఫాన్ కారణంగా ఉప్పొంగి జనజీవనం స్తంభించింది వందల ఎకరాలు పంట పొలాలు నీట మునిగి తీరని నష్టం జరిగినట్లు గ్రామ ప్రజలు పోలీస్ నిఘా పత్రిక ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు తక్షణమే ప్రభుత్వం సహాయ సహకారాన్ని అందించాలని అభ్యర్థిస్తున్నారు కనీసం పశువుల మేతకు కూడా వెళ్లలేని



పరిస్థితి దాపురించింది గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 4:50 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయబడింది అట్టి బ్రిడ్జిని త్వరగా నిర్మించాలని గ్రామ ప్రజల చిరకాల వాంఛను తీర్చాలని కోరుచున్నారు




## మొంథా తుపాన్ ప్రభావం తగ్గే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దారు మద్దెల రమాదేవి**



బోనకల్, ప్రభాతవార్త :

మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్త ఉండాలి తహసీల్దారు మద్దెల రమాదేవి అన్నారు గత రెండు రోజుల నుండి. మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున, పాత పడిన ఇంటిలో, పాత గోడల వద్ద ఉండకూడదు, కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు, కరెంట్ స్తంభాలను తాకకూడదు, చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు, వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద, చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షి త ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు, వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు, తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ, పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు, దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులు ఆదుకోవాలి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

బోనకల్, ప్రభాతవార్త :



మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కలకోట గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న మిర్చి, వరి, పత్తి పంటలను బుధవారం రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులను సాగు చేస్తున్న పంటల వివరాలను, నష్టం అంచనాను అడిగి తెలుసుకున్నారు. రైతుల పొలాల్లో కూరుకుపోయిన పంటలు, కూలిపోయిన మొక్కలు, పాడైపోయిన పంటల పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రైతులు పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, రుణాల భారంతో కుటుంబ ఖర్చులు, విద్య, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడం కూడా సవాలుగా మారిందని, తక్షణ సహాయం అవసరమని అన్నారు. రైతుల సమస్యలను సమగ్రంగా అంచనా వేసి ప్రతి రైతుకు తక్షణ నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి భవిష్యత్..

- ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు
- విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్
- విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మాజీ సీఎండీ ఎపివిఎన్ శర్మ
- సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు: సీఎండీ బలరామ్

**కొత్తగూడెం అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్స వాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షి ప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.... 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతు చిత్తూ...

- నీట మునిగిన పత్తి, మిర్చి తోటలు...
- అన్నదాతలను నిండా ముంచిన మొంథా తుఫాన్
- పంటలను చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్న అన్నదాతలు

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో అన్నదాతలు ఈ సంవత్సరం కోలుకోలేని విధంగా మొంథా తుఫాన్ నిండా ముంచింది. గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు చేనులోనే పత్తి తడిసి ముద్దయి పోయినది. వందల ఎకరాల పత్తి చేల లో ఇప్పటివరకు చెయ్యి కూడా పెట్టకుండానే ఉండడంతో మంగళవారం రాత్రి, నుండి బుధవారం సాయంత్రం వరకు ఈదురుగాలులతో కురిసిన వానలకు పత్తి చేలు నీట మునిగాయి .ఇక మిర్చి తోటలు అయితే ఈదురుగాలుల వానకు నేలకు ఒరిగి విరిగిపోతున్న పంటలను చూసిన అన్నదాతలు ఏమి చేయాలో తెలియక పంట చేను వైపు దిగాలుగా చూస్తూ కన్నీటి పర్యంతం అవుతున్నారు .మండలంలోని గానుగపాడు రావికంపాడు రేపల్ల వాడ తుంగారం తిప్పనపల్లి గుర్రాయి గూడెం బెండలపాడు పోకల గూడెం మంగయ్య బంజర తో పాటు మరికొన్ని గ్రామాలలో ఈ సంవత్సరం పత్తి ఎక్కువగా సాగు చేయగా మిర్చి కాస్త తగ్గిన మిర్చి కాపు దశకు రావడంతో ఈదురుగాలులతో వచ్చిన మొంథా తుఫాన్ కు మిర్చి తోటలు నేలమట్టం కాగా పత్తి అయితే మరి దారుణంగా నీటిలో మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయినారు చేనులోనే టన్నులకొద్ది పత్తి ఉండడంతో వానలు అనుకూలించక పోవడంతో కొందరు రైతులు అయితే లక్షలలో నష్టపోయామని మండలంలో కొందరు అన్నదాతలు ప్రభాత వార్తకు తెలిపారు . ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోక పోతే ఆత్మహత్యలే శరణ్యమని అంటున్న అన్నదాతలు అధికారులు తుఫాన్ కి గురైన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నష్టపరిహారం అందేలా చూడాలని వేడుకున్నారు.

- 15 ఎకరాల పత్తి చేనులో పీరికడు పత్తి కూడా తీయలేదు..
- యువరైతు వర్స వీరభద్రం బెండలపాడు




లక్షలు పెట్టుబడి పెట్టి 15 ఎకరాల పత్తితో పాటు మిర్చి సాగు చేశాను వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు పత్తి తీయలేకపోయాను అన్నారు దీంతో మొంథా తుఫాను వచ్చి నిండా ముంచింది అన్నారు తక్కువలో తక్కువ ఎకరానికి ఐదు నుండి 6 కింటాలు చొప్పున 15 ఎకరాలలో 70 నుంచి 80 కింట్యాల పత్తి చేనులోనే చెయ్యి పెట్టకుండానే తడిసి ముద్దయిపోనది అని తెలిపారు ఇలానే మరో రెండు రోజులు వానలు కురిస్తే సుమారు నాలుగు నుండి ఐదు లక్షల పైగా పత్తిపైనే నష్టం వస్తుందన్నారు అదేవిధంగా మిర్చి తోటకూడా కాపుకురావడం ఈ తుఫాను ఈదురుగాలులకు నేలకు చెట్లు ఒరిగి



విరిగిపోతున్నాయి అంటూ ఆందోళన వ్యక్తం చేఛాన్నారు .

- తుఫాన్ నిండా ముంచింది, ఏమి చేయాలో అర్థం కావట్లే
- రైతు చెవుల నాగరాజు గానుగపాడు



కుటుంబం అంతా.... కష్టపడి రెండు నెలల నుండి మిర్చి తో పాటు పత్తి సాగు చేసాము తీరా మిర్చి కాపు దశకు, పత్తి చేతికి వస్తున్న సమయంలో తుఫాన్ వచ్చి తీవ్ర నష్టాన్ని మిగిలిసే టట్టు ఉంది అన్నారు ఉన్న నాలుగు ఎకరాలలో పత్తి రెండు ఎకరాలు మిర్చి రెండు ఎకరాలు సాగులో నాతోపాటు నా భార్య అదే విధంగా కాలేజీ లేని సమయంలో నా ఇద్దరు కుమార్తెలు కూడా కష్టపడి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే తీరా మిర్చి కాపు దశకు రావడంతో తుఫాన్ తాకిడికి చెట్లని నేలకొరిగి విరిగిపోయాయని .ఇకపోతే పత్తి చేలో అయితే చెయ్యి పెట్టకుండానే రెండు ఎకరాలలో పత్తి తడిసి ముద్దయిందని నాగరాజు కంటతడి పెట్టినాడు.

- 12 ఎకరాల పత్తి చేలో పత్తి పువ్వు తీయలేదు
- యువ రైతు బానోత్ కిషన్ రావికంపాడు



గత సంవత్సరం మిర్చి రేటు లేకపోవడంతో ఈ సంవత్సరం మిర్చి కంటే పత్తి ఎక్కువ సాగు చేశాను 12 ఎకరాల పత్తితో పాటు ఐదు ఎకరాల మిర్చి సాగు చేశాను .తీరా పంట చేతికి వస్తుందన్న సమయంలో తుఫాన్ రావడంతో తీవ్రంగా నష్టపోయ మన్నారు ఒక్కో ఎకరంలో 6 నుండి 8 క్వింటాళ్ల వరకు పత్తి వచ్చి న 80 నుండి 100 కింటాల వరకు పత్తి వచ్చి ఉందన్నారు ఇలానే మరికొన్ని రోజులు వానలు వస్తే ఆదిలోనే ఐదు లక్షలకు పైగా నష్టం సరి చూడక తప్పదేమోనని భయమేస్తుంది అని అన్నారు మరో ప్రక్క ఐదు ఎకరాలలో మిర్చి వైరస్ తో పాటు తుఫాన్ ఈదురు గాలుల తాకిడికి నేలమట్టమైన తోటను చూస్తే ఏడుపు వస్తుందన్నారు ఇప్పటికే పత్తి, మిర్చి పెట్టుబడుల గాను ఎనిమిది లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాను కనీసం పెట్టుబడులైన వస్తాయో రావా అని భయంగా ఉంది అన్నారు ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకున్నాడు.

# మావోయిస్టులకు రివార్డు నగదును అందజేసిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ముగ్గురు సభ్యులకు బుధవారం 9,50,000 ల రూపాయల నగదును చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో చెక్కుల రూపంలో రివార్డు నగదులను అందజేశారు. రామ్ సింగ్ కొడే అలియాస్ నరోటి మనీష్ అలియాస్ లోకేష్ అలియాస్ ఆకాష్ (దేవ్ గావ్ గ్రామం,ఏడ్కా శిలీ,కాంకేర్, నారాయణపూర్ జిల్లా చతీస్ఘడ్ రాష్ట్రం. 5,00,000), ముచ్చికి సోందాల్ అలియాస్ నరేష్ (రాంపూర్ గ్రామం, ఉసూర్ శిలీ, బీజాపూర్ జిల్లా. 3,75,000), సోడి భీమే ( దులెడ్ గ్రామం,చింతగుప్ప శిలీ, సుక్మా జిల్లా, చతీస్ఘడ్ రాష్ట్రం. 75,000) అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు.కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుని వారి చేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయించారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన మిగిలిన నాయకులు, సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ ఎదుట గాని లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, ఆర్ఐ ఆపరేషన్స్ రవిలు పాల్గొన్నారు.

# చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం అంశంపై అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోహిత్ రాజు ప్రారంభించిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని సీతారాంపురం ఏకలవ్య మోడల్ స్కూల్ లో విద్యార్థి విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా, సామాజికంగా జరిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలని, డ్రగ్స్ మహమ్మారి బారిన పడవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపల్ విజేందర్ ,ఎస్ఐ గణేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు జర్నలిస్టుల సన్మానం

**- ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం**



**ఖమ్మం అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ఉద్ధృతి మధ్య మేయర్ నీరజ పర్యటనలు

**-ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 29:**





మొన్థా తూఫాను ప్రభావం వలన కురిసిన భారీ వర్షాల కారణంగా మున్నేరు వాగు ఉద్భృతంగా ప్రవహిస్తోంది. ఈ కారణంగా ఖమ్మం నగరంలోని తక్కువ ఎత్తు ప్రాంతాలు, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ, ముస్తఫానగర్, గాంధీనగర్, నయాబజార్ ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రజల భద్రతను ప్రధానంగా తీసుకుని, స్వయంగా మైదానంలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మేయర్ వెంటనే మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ఇరిగేషన్, విద్యుత్, హెల్త్ మరియు పారిశుద్ధ్య శాఖలతో సమావేశమై సమన్వయం సాధించారు. తరువాత డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి మేయర్ వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ ప్రాంతాలను సందర్శించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాగు-కాల్వల సమీపంలో నివసిస్తున్న ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ ప్రజల ప్రాణాలు మాకు అత్యంత ప్రాధాన్యం. ఒక్కరి ప్రాణానికైనా ప్రమాదం కలగకుండా చూసుకోవాలి అని మేయర్ ఆదేశించారు. నయాబజార్ కాలేజీ ప్రాంగణంలో తాత్కాలిక పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, అక్కడ ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించారు. వర్షం తగ్గే వరకు అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ ఆదేశించారు. మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రజలు మాతో సహకరించాలి. వాగులు, కాల్వల దగ్గరకి వెళ్లవద్దు. ఎక్కడైనా నీరు చేరి ఇబ్బంది ఉంటే వెంటనే మున్సిపల్ కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలి. సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రతి ప్రాణం మాకు విలువైనది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, విద్యుత్, హెల్త్ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం మధ్య ఖమ్మం నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటనలు

- **వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలకు వేగం!**
- **యంత్రాలు, మ్యాన్‌పవర్‌తో రంగంలోకి మున్సిపల్ సిబ్బంది**
- **ప్రజల కోసం పునరావాస కేంద్రాలు సిద్ధం**
- **వాలంటీర్లు, మైక్ అనౌన్స్‌మెంట్‌లతో ప్రజల్లో అప్రమత్తత**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 29:**



మొంథా తుఫాన్ ప్రభావంతో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి, అధికార యంత్రాంగాన్ని మైదానంలోకి దించారు. కమిషనర్ స్వయంగా వర్షపు నీరు నిలిచిన ప్రదేశాలను సందర్శించి, నీరు బయటకు వెళ్లే విధంగా యంత్రాలు, మానవ వనరులు (మ్యాన్‌పవర్) వినియోగించాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ, దంసలాపురం, వంటి ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ సిబ్బంది, సానిటేషన్ బృందాలు మున్సిపల్ యంత్రాంగంతో కలిసి నీరు బయటకు తరలించే పనులను వేగవంతం చేశాయి. మున్నేరు వాగులో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మున్నేరు పరివాహ ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రత కోసం కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజల కోసం తాత్కాలిక రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి, ఆ కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, మరియు శానిటేషన్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కమిషనర్ స్వయంగా రిహాబిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి, అవసరమైన సదుపాయాలను సమీక్షి ంచారు. ప్రజల భద్రత, సౌకర్యాలు మా మొదటి ప్రాధాన్యం. మున్సిపల్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి, ఎవరూ నిరక్ష ్యం చేయరాదు అని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం డీఆర్ఎఫ్ సిబ్బంది లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలిస్తున్నారు. వర్షపు నీరు పెరుగుతున్న పరిస్థితుల్లో కార్పొరేషన్ అధికారులు మైక్ అనౌన్స్‌మెంట్‌లు చేస్తూ ప్రజలకు జాగ్రత్త సూచనలు అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేషన్ వాలంటీర్లు నియమించబడి, ప్రజలకు తక్షణ సహాయం అందించే విధంగా అన్ని సమయాల్లో అందుబాటులో ఉన్నారు. ఖమ్మం కార్పొరేషన్ అధికారులు ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు: విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో వెళ్లవద్దు. చెరువులు, నదులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. వర్షపు నీటిలో చిన్న పిల్లలు ఆడకుండా చూడాలి. నీరు చేరిన ప్రదేశాల్లో వాహనాలు నడపరాదు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఖమ్మం మున్సిపల్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333833696 కు కాల్ చేయాలి అని ఖమ్మం కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.




# తుఫాను కారణంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి సెలవులు ప్రకటించిన మార్కెటింగ్ శాఖ

**ఖమ్మం అక్టోబర్ 29 గాంధీ చౌక్ (ప్రభాతవార్త):**

అత్యంత భారీ వర్షాలు నేపథ్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీకి పరిధిలో గల పత్తి, మార్కెట్, మరియు మిర్చి మార్కెట్ మరియు, అపరాల మార్కెట్ యార్డ్ కు ఈనెల 30 నుండి నవంబర్ 2 వరకు సెలవులు ప్రకటించారు. తిరిగి నవంబర్ మూడో తారీకు నుంచి పత్తి, మిర్చి, అపరాల కొనుగోలు అమ్మకాలు కార్యక్రమాలు జరుగుతాయని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జలమయం అయిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు**

**- అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077**

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

**-వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు**

**-మణుగూరులో ఎస్టీ బాలుర హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :



రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తుందని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందజేయడంతో పాటు పౌష్టిక ఆహారం, వసతుల విషయంలో రాజీ పడకుండా అవసరమైన నిధులు మంజూరు చేస్తుందని, విద్యార్థులు అందరూ పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. తొలుత హాస్టల్‌ల్లో వంట రూంలతో పాటు స్టోర్‌రూంను, వంటలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం మెను ప్రకారం అందజేయాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పేద ప్రజల కోసం పోరాటాలు

**- 26న సీపీఐ సభకు తరలి రావాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:




అన్ని వర్గాల పేద ప్రజల కోసం సీపీఐ అనునిత్య పోరాటు చేస్తుందని, ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగనున్న సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, కార్యకర్తలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేదల సమస్యల పట్ల అనునిత్యం పని చేస్తుందని, 100 సంవత్సరాలు పార్టీ ముగింపు వేడుకల్లో భాగంగా ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు వివిధ రాష్ట్రాల నాయకుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, 45 దేశాలను ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈసభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచి గ్రామాల్లో కార్యకర్తలు సభ విజయవంతం కోసం పని చేయాలని కోరారు. తొలుత సాంబాయిగూడెంకు చెందిన 30 కుటుంబాల వారు సీపీఐలో చేరగా జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చేతులమీదుగా వారికి పార్టీ కండువలు కప్పి సాదరంగా ఆహ్వానించారు . ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మకుమారి, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, సొందే కుటుంబరావు, ఎడారి రమేష్, భిక్షం, జీవీ, సర్వర్, వేర్పుల నరేష్, తోట రమేష్, పాయం లక్ష్మయ్య, కనితి సత్యనారాయణ, శ్రీను, రామారావు, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై.. ఆప్యాయంగా పలకరిస్తూ..

**-మణుగూరు పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం**





మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :



మణుగూరు మండలంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పర్యటించారు. ఆయన ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బస్ సెల్టర్ ఏర్పాటు కోసం పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం బస్‌సెల్టర్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన స్థలం పరిశీలన చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలతో మమేకమై వారితో మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు త్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా అక్కడే టీ తాగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సీఐ పాటి నాగబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్‌రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :



మాజీ మంత్రి. ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును బుధవారం పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించారు. ఇటీవల మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి చెందడంతో హైదరాబాద్‌లో వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొనుగోటి కిషన్‌రావు, పగడాల సతీష్‌రెడ్డి, లక్కా మధు తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**- కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు**

**- రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడల ఏర్పాట్లు పరిశీలన..**

**- అధికారులతో సమీక్ష**

**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 29:** నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలోభాగంగా ఆయమండల కేంద్రం పినపాకలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 27 మంది లబ్ధిదారులకు 27,00,430 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.మల్లారం గ్రామానికి చెందిన మద్దెల కుమారస్వామి అనారోగ్య కారణంతో మరణించిన విషయం తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మృతుడు కుమార్ స్వామికి నివాళులర్పించారు.ఇ బయ్యారంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 17 క్రీడల నిర్వహణ ఏర్పాట్లను అయన స్వయంగా పరిశీలించారు.పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి క్రీడాల ఏర్పాట్లను ముమ్మరం చేయాలని,శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలుపై పలు సూచనలు చేశారు. ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో గంగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అనే రైతు నూతనంగా తీసుకొచ్చిన వచ్చి వరి ధాన్యాన్ని గంటల వ్యవధిలో ఆరబెట్టే యంత్రాన్ని స్థానిక రైతులతో కలిసి ప్రారంభించారు.యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని,భారీ వర్షాలకు, మొంత తుఫాన్ నుంచి పంటలు కాపాడుకోవాలని సూచించారు.ఎల్చిరెడ్డిపల్లి లో గల ప్రభుత్వ కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను అయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే భోజన మెనూ వివరాలను పరిశీలించి,విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం,నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సీతంపేట,బోటుగూడెం గ్రామాల నుంచి సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని,పేదలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి,రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తుందని ఆయన అన్నారు. పేద ప్రజలు నివసించడానికి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ గోపాలకృష్ణ,ఎంపీడీవో పోటు సంకీర్త్,ఎంపీఓ వెంకటేశ్వరరావు,ఎంఈఓ నాగయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,మాజీ సర్పంచులు తోలం కళ్యాణి, కొరసా కృష్ణంరాజు, పోతినేని శివశంకర్,మాజీ ఎంపిటిసి పొనగంటి శివకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,దాట్లరాజేష్, బోడ రమేష్,ఉడుముల రవీందర్ రెడ్డి,బండారు సాంబ,కృష్ణమూర్తి ఆరె నవీన్,కొడెం రామ్మోహన్, బిక్కం సాంబశివరావు,కేతా ప్రసాద్,పిట్టల సురేష్, మద్దెల సమ్మయ్య,తోలెం అర్జున్,పొనగంటి శ్రీను, సింహాద్రి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.



# తడిసి ముద్దయిన టేకులపల్లి

టేకులపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



మెంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం కురిసిన భారీ వర్షానికి టేకులపల్లి మండలం తడిసి ముద్దయింది మండలంలోని రాళ్ల వాగు, పెద్దవాగు, ముర్రేడు, చెరువులు కుంటలు పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు అంతరం ఏర్పడింది. వర్షానికి ఈదురు గాలులు తోడవడంతో మిర్చి, వరి పంటలు నేలకు వరగగా చేతికి వచ్చిన పత్తి రాలిపడి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. పంట పొలాల్లో ఉటాలు పారి కాలువలు గా ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు ఈ తుఫాను ప్రభావం రాగల రెండు రోజులు ఉంటుందని వాతావరణ కేంద్రం హెచ్చరిక తో రైతులు తీవ్ర ఆందోళన



చెందుతున్నారు. ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి టేకులపల్లి బోడు సెంటర్, భీమ్ సింగ్ తండా, హెచ్ పి పెట్రోల్ బంక్, ముత్యాలంపాడు స్టేజి, సులానగర్, బోరింగ్ తండా వద్ద రహదారుల నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వర్షపాతంతో కొయ్యగూడెం ఉపరితల ఘని బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం ఏర్పడింది. వర్షం తోడు చలిగాలులు వీచడంతో ప్రజలు ఇంట్లో నుంచి కాలు బయట పెట్టలేదు వ్యాపార సముదాయాలు బోసిపోయాయి మెంథా తుఫాన్‌తో టేకులపల్లి మండలం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# సమ సమాజ స్థాపనకు ప్రతిఘటన పోరాటాలే మార్గం

## - న్యూడేమెక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు

ఇల్లందు రూరల్, అక్టోబర్, 29 ప్రభాతవార్త :

సమ సమాజ స్థాపనకు ప్రతిఘటన పోరాటాలే మార్గమని న్యూడ్ మెక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాణిక్యారంలో అమరవీరుల వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, భారత విముక్తి కోసం ఆయుధాన్ని చేపట్టి సాయుధంగా ముందుకు సాగుతూ తుపాకీ తూటాలకు నేలకొరిగిన అమరవీరులను స్మరించుకోవలసిన బాధ్యత ఉందన్నారు. అమరుల త్యాగం వెలగట్టలేనిది అన్నారు. కొంతమంది రంగులు మారుతున్న నాయకుల వల్ల పార్టీలో చీలికలు వస్తున్నాయని, వీరి అవకాశ వాద వైఖరికి వ్యతిరేకంగా ప్రజలు,



విప్లవ శ్రేణులు చైతన్యవంతం కావాలన్నారు. ఆపరేషన్ కా గార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయక ఆదివాసులను ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందన్నారు. అవినీతి, దోపిడీ, రాపిడి, అణిచివేత, కుల, మతం నిరుద్యోగ సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయని ముందుగా కేంద్ర ప్రభుత్వం వీటిపై దృష్టి పెడితే బాగుంటది అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకాళ్ళ కృష్ణ, మాలు, జోగకృష్ణ, నరసింహారావు, కోటన్న, కాంతారావు, మంగ్యా, సంతు, శ్రీను, సీతారాములు, లక్ష్మీ మ్రనారాయణ, సత్యం, ఉపేందర్, కృష్ణ, వెంకన్న, నాగేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం, పత్తి, మెక్కజోన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

టేకులపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం లో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి తడిసిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలో భారీగా కురుస్తున్న వర్షానికి ప్రజలు ఎవరు బయటకు రావద్దు జాగ్రత్త పడాలని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకే కోనుగోలు చేసి నిలువ దోపిడీ కి పాల్పడుతున్నారని. మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని లెక్క కట్టి మెక్కజోన్న లకు



రూ.2928/ పత్తి కి రూ. 10075/, వరి కి 2389/ మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాలి. మన పాలకులు కార్పొరేట్ కంపెనీల షరతులకు లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మండలంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ లో తడిచిన పత్తి, వరి, మొక్కజొన్న, వ్యవసాయ మార్కెట్లోని ప్రభుత్వం తీసుకోవాలి. అదేవిధంగా చిల్లర కౌంటర్లను ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ ని అరికట్టాలని. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని. తడిసిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజలతో మమేకమై ఉండే నేత ఎమ్మెల్యే పాయం

## -ప్రజా ఆదరణ చేసి తట్టుకోలేక అవాకులు, చవాకులు పేలుతున్నారు

## -మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:

ప్రజలతో మమేకమై ఉండే నేత ఎమ్మెల్యే పాయం అని, పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అలాంటి నాయకున్ని విమర్శించే స్థాయి, అర్హత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకర్లతో మాట్లాడారు. ప్రజా అభిమాన నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని బ్రహ్మరథం పడితే ప్రజా ఆదరణ చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావుకు మతి భ్రమించి అవాకులు, చవాకులు పేలుతున్నారని అన్నారు. మీరు గతాన్ని మరిచి పోవద్దని, ఇప్పుడు పార్టీలు మారి ఊసరవెల్లిలా రంగులు మార్చిన మీరు మా ఎమ్మెల్యే పాయం, మంత్రి పొంగులేటిపైన విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రతి మాటకు మీరు మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాజకీయ ఉనికి కోసం రంగులు మార్చే బీఆర్ఎస్ గురిగింజలు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. పినపాక నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా 20 నెలలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. విమర్శలు మాని, అభివృద్ధిని కళ్లతో చూడాలని హితవు పలికారు. మొసలి కన్నీరు కారుస్తూ మీరు చూపించే కపట ప్రేమను ప్రజలు ఎవ్వరూ నమ్మరని అన్నారు. ఎప్పటికైనా అభివృద్ధిని కోరుకునే మా పార్టీ, మా నాయకుడి వెంటా ప్రజలు ఉంటారన్నారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. శివసైదులు, కూచిపూడి బాబు, టీవీ సుబ్బారెడ్డి, ఎనిక దినేష్, నాగేవ్వరరావులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యర్యంలో స్థానిక ఆర్య వైశ్య సత్రం నందు జరిగిన సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య సంఘంనకు నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా కొత్తా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చెంచు సుబ్బారావు, కోశాధికారిగా యండూరి వీరభద్రంని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ .. ఈ నవంబర్ 16వ తేదీన కార్తిక మాసం సందర్భంగా ఆర్య వైశ్య వన సమారాధన



ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, ప్రభాకర్ గుప్తా, కంభంపాటి సురేష్, యశోద నగేష్, భండారు కృష్ణయ్య, పద్మనాభుని వాసు, రేపాక రాంబాబు, ఆర్య వైశ్య సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సీసీ రోడ్డును నిర్మించాలి

## - సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ

ఇల్లందు రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త :



ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం కోసం సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీలోని బీడీ కాలనీ నుండి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ వరకు గల రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డును నిర్మిస్తే బీడీ కాలనీవాసులు ఆర్ అండ్ బి రోడ్డును ఎక్కకుండా ఎస్బిఐ బ్యాంకు రోడ్డు వరకు ప్రయాణం చేయవచ్చు అన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ మార్గం గుండా వెళ్తే అర కిలోమీటర్ తగ్గుతుందన్నారు. రోడ్డు నిర్మించాలంటే వ్యయ భారం కూడా తక్కువే అవుతుందని, ప్రయాణికులకు సమయం కలిసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, వెంకటేశ్వర్లు, అబ్బాస్, సురేష్ పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట చేజారి పోయే..!

## - మొంధా తుఫాన్ తాకిడికి రైతులు విలవిల

## - నేలకొరిగిన వరి, నీటి పాలైన మొక్కజొన్న పంటలు

## - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి

ఇల్లందు రూరల్, అక్టోబర్, 29 ప్రభాతవార్త :



రైతులకు నడుస్తున్నది అసలే గడ్డు కాలం.. గత కొద్ది రోజులుగా సమయానికి యూరియా, ఎరువులు అందక , క్యూలో నిలబడి వేచి చూసిన రైతులకు కళ్ళు కాయలు కాచాయి. ఉన్న పంట కాస్త దిగుబడి చేసుకొని చేసిన అప్పులు తీరుద్దామంటే ప్రకృతి తుఫాన్ రూపంలో పగబట్టింది. దీంతో అన్నదాతల చేతికి పంట లాభాలు రాకపోవడంతో నష్టాల ఊబిలో కురుకపోయాడు. బుధవారం మండల పరిధిలోని కొమారారం, మాణిక్యారం, తుంట బాలు తండా, దేశీయ తండా పలు పంచాయతీలలో రైతుల మొక్కజొన్న పంటలు నీటిపాలయ్యాయి. వరి నెలకొరిగింది. మిర్చి నీటి పాలైపోయింది. యూరియా కొరత వల్ల ఆశించిన దిగుబడి రాకపోవడంతో ఉన్న పంటలతో సరిపెడుదాం అనుకుంటే అది కాస్త తుఫాను కు తుడుచు పెట్టకపోయింది. కల్లాలు, రహదారులపై ఎండబెట్టేందుకు పోసిన క్వింటాళ్లకొద్దీ మొక్కజొన్న కొట్టకపోయి ముద్దగా మారింది. రైతులకు కేవలం నష్టం తప్ప పెట్టుబడి కూడా రాక అవస్థలు పడుతున్నారు. తుఫాన్ దెబ్బకు నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



## పేటలో మోంథా తుఫాన్‌తో విస్తారంగా వర్షాలు

### స్తంభించిన జనజీవనం

### అశ్వారావుపేట 52.4 మిల్లీమీటర్‌ల వర్షపాతం నమోదు

### డిడిఆర్ఎఫ్ సిబ్బందితో వాగులను పరిశీలించిన సిఐ

### విద్యా సంస్థలకు సెలవు ప్రకటన

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*

మోంథా తుఫాన్ కారణంగా అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మోంథా ప్రభావంతో అశ్వారావుపేట మండలంలో 52.4 మిల్లీ మీటర్‌ల వర్షపాతం నమోదు కాబడినట్లు అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేని వర్షం మండలంలో సాగులో ఉన్న వరి, పత్తి, కూరగాయల రైతులకు అపార నష్టం కలిగే అవకాశం ఉందని రైతులు



వాపోతున్నారు. ఇదిలా ఉండగా తుఫాన్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని విద్యా సంస్థలకు బుధవారం సెలవు ప్రకటించారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అశ్వారావుపేట మండలంలో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. రాత్రి నుండి ఎడతెరిపి లేని వర్షం పడటంతో జనజీవనంస్తంభించిపోయింది.

**వాగులను పరిశీలించిన సిఐ:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు డిడిఆర్ఎఫ్ సిబ్బందితో స్థానిక సిఐ నాగరాజు మండలంలో పర్యటించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొంగిప్రవహించే ప్రమాదకర వాగు ప్రాంతాలను పర్యవేక్షి ంచారు. ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి అవసరమైనా పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ స్ఐ యయాతి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ సునీతా ఎలిజబెత్

### వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచన

*ముదిగొండ (ప్రభాతవార్త), అక్టోబర్ 29:*

మొంథా తుఫాన్ ప్రభావంతో మండలవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గ్రామాల్లో ప్రజల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. వర్షాల కారణంగా ఎవరూ బయటకు వెళ్లకుండా గ్రామ స్థాయిలో చాటింపు



చేయాలని, ముఖ్యంగా వ్యవసాయ పనులకోసం, చేపలు పట్టడానికి లేదా పశువులను తీసుకెళ్లడానికి ఎవరూ ప్రయత్నించరాదని సూచించారు. అలాగే పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు వెంటనే సురక్షి త ప్రదేశాలకు తరలించాలని, అవసరమైతే గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా పాఠశాలలలో ఏర్పాటు చేసిన షెల్టర్‌లలో ఉండాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు మరియు గ్రామ పరిపాలన అధికారులు తమ తమ హెడ్ క్వార్టర్స్‌లో ఉండి, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచాలని తహసీల్దార్ ఆదేశించారు. అలాగే సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా హెడ్‌క్వార్టర్స్ లోనే ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ పండ్రేగుపల్లి, మున్నేరు పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఆమె వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానిమియా మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి తులసి రామ్ ఉన్నారు.

## జోరు వానలో చెరువులు, కుంటలు పరిశీలించిన కల్లూరు సబ్ కలెక్టర్

*కల్లూరు, అక్టోబర్ 29, ప్రభాతవా*

కల్లూరు డివిజన్ పరిధిలోని చెరువులు, కుంటలను కల్లూరు సబ్ కలెక్టర్ జోరు వాన సైతం లెక్కజేయకుండా పరిశీలించారు. సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తూ ద్విచక్ర వాహనంపై చెరువు కట్టలు, కుంటలను పరిశీలించారు. అలానే పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్ట్ ప్రాంగణంలో సమగ్ర ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లోని వరద పరిస్థితులు, నీటి నిల్వ స్థాయిలు, ప్రవాహ నియంత్రణ వ్యవస్థలు, అలాగే భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను విపులంగా పరిశీలించారు.






## దమ్మపేట లో ప్రధాన సమస్యలు పరిష్కరించండి

### ఎమ్మెల్యే జారే కు పట్టభద్రులు వినతి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 30 (ప్రభాతవార్త) :*

దమ్మపేట మండల కేంద్రంలో ప్రధాన సమస్యలపై అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకు దమ్మపేట పట్టభద్రులు గ్రామ ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రులు మాట్లాడుతూ దమ్మపేట



జూనియర్ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి విద్య కోర్సులకు సంబంధించి కాలేజీలను ఏర్పాటు చేయాలని, అలాగే దమ్మపేట ప్రధాన రహదారి డ్రైనేజీలను శుద్ధి చేయాలని, మాంసం దుకాణాలను రోడ్లపై కాకుండా ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలని, హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించే ప్రదేశంలో కాంక్రీట్ నిర్మాణం ఏర్పాటు చేయాలని, రాంజీ కుంట ఆక్రమణ తొలగించి అభివృద్ధి చేయాలని కోరారు. గ్రంథాలయం ఆధునిక హంగులతో నిర్మించాలని, దమ్మపేట బస్ స్టాండ్ ను అభివృద్ధి పరవాలని బస్ సర్వీసులు గ్రామంలోకి వచ్చే విధంగా చూడాలన్నారు., పాఠశాలకు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టబద్రులు ఆంగోతు బాలాజీ, గట్ల నాగరాజు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గండుగులపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

*దమ్మపేట, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సహకారంతో నేడు అనగా గురువారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ గండుగులపల్లి ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో హైదరాబాద్ ప్రముఖ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరగనుందని అన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా సంపూర్ణంగా నయం చేయవచ్చని ముఖ్యంగా లక్షణాలు లేకున్నా ముందు జాగ్రత్తగా పరీక్ష చేయించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. కావున అనుభవజ్ఞులైన వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## అక్టోబర్ 31న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనండి.

### తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 29 (ప్రభాత వార్త)*

అక్టోబర్ 31న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నెలకొండపల్లి మండలంలో పోలీసుల వారి ఆధ్వర్యంలో జరుగు రక్తదాన



శిబిరం కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల ప్రజలు రక్తదాన కార్యక్రమంలో!!!పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో బుధవారం తెలంగాణ తల్లి విగ్రహం బస్టాండ్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం చేసి తలసేమియా బాధితులకు, అత్యవసరంగా రక్తం అవసరమయ్యే వారికి రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడాలని వారు కోరారు. ముఖ్యంగా తలసేమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే ఒక రక్త రుగ్మత. ఇందులో శరీరం హిమోగ్లోబిన్‌ను సరిగా ఉత్పత్తి చేయదు, దీనివల్ల ఎర్ర రక్త కణాలు నాశనమై రక్తహీనత ఏర్పడుతుంది. దీని లక్షణాలు తేలికపాటి నుండి తీవ్రంగా ఉంటాయి, ఇందులో పాలిపోయిన చర్మం, నెమ్మదిగా ఎదుగుదల మరియు వాపు బొడ్డు వంటివి ఉంటాయి. ఇది జన్యు మార్పుల వల్ల వస్తుంది మరియు తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని అలాంటివారికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుంది. భారత్ లో మాదకద్రవ్యాల వినియోగం నానాటికీ అధికమవుతున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తున మత్తుపదార్థాలు పట్టుబడటం పరిపాటిగా మారింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తుపదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ పాకిందని, మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. ధూమపానం, మద్యపానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తోందని, అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామ్మూర్తి తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో పత్తి,వరి రైతులు ఆందోళన

ఏన్కూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో పత్తి..వరి రైతులు ఆందోళన చెందుతు న్నారు.మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలు మూలంగా పంటలకు భా రీ నష్టం సంభవించే అవకాశం ఉంది.ఇప్పుడు పత్తి..వరి..పంటలపై తుఫాన్ ముప్పు మరింత పెరిగింది. ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు వర్షాలతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 16,500 ఎకరాలలో పత్తిని..4,751ఎకరాల లో వరి.. 1500 ఎకరాలలో మిర్చి రైతులు సాగు చేశారు.మండల వ్యాప్తంగా పత్తి.. వరి..మిర్చి పంటలపై తుఫాన్ ప్రభావం తీవ్రంగా కనబడుతుంది.రూ.వేలల్లో పెట్టుబ డులు పెట్టి..ఆరు గాలం శ్రమించే అన్నదాతలు నోటి వద్దకు కూడు వచ్చే సమయం లో తుఫాన్ ప్రభావముతో నిద్రకు దూరమవు



తున్నారు. మార్కెట్లో తడిసి న పత్తిని కొనుగోలు చేయాలంటే వ్యాపారస్తు లు నిలువు దోపిడీ చేస్తున్నారు.ప్రస్తుతం వరి పంట కోత దశలో ఉండటం మొంథా తుఫాన్ కారణంగా రైతులు లక్షల రూపాయలు నష్టపోవాల్సి న పరిస్థితి నెలకొంది. నాగార్జున సా గర్ ఆయకట్టు కింద రైతులు వరి పంట అధిక విస్తీర్ణంలో సాగు చేశారు.తుఫాను కా రణంగా కోత దశలో ఉన్న వరి గింజలు రాలి పోతుందని..ఈదురు గాలుల ప్రభావం వల్ల పైరు వరి పంట నేలకు ఒరిగి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రైతులు 30 వేల రూపాయల నుంచి..35 వేలు రూపా యలు పెట్టుబడులు పెట్టిన రైతులకు సీజన్ అంతా బాగుంటే ఎకరానికి 30 నుంచి 35 బస్తాలు దిగుబడి రావాలి.ఈసారి మాత్రం దిగుబడి పెరిగే అవకాశం లేదని అన్న దాతలు అంటున్నారు. .దిగు బడులు తగ్గిపోవడం..తడిసిన పత్తి నాణ్యత తగ్గిపోవడం..వంటి సమస్యలు తలె త్తుతాయని రైతులు భయపడుతున్నారు.ఎకరానికి సుమారు 30 నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగుచేసిన రైతులకు తుఫాను చేదు అనుభవం రైతులకు రుచి చూపించింది. చేతికి వచ్చిన పత్తి పంట చేలల్లో తడిసి ముద్ద అవ్వడంతో రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.పంటలను దెబ్బ తిన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# పత్తి, మిర్చి వరి పంటలకు తీవ్ర నష్టం

కారేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల ఫలితంగా సింగరేణి మండలంలో రైతులను కంట కన్నీరు పెట్టిస్తున్నాయి . బుధవారం ఉదయం 6 గంటలకు వర్షం సుమారు ఎనిమిది గంటలకు పైగా తెలిపి లేకుండా భారీ వర్షం కురిసింది . వరి సాగు చేసిన రైతులకు తుఫాన్ తీవ్రతతో భారీ నష్టం మిగిల్చింది. అనేక ప్రాంతాల్లో ఈదురగాళ్ల ప్రభావంతో వరిచేలు చాప చుట్టినట్టు పడిపోయాయి. పోలంపల్లి గ్రామపంచాయతీ పోలంపల్లి గ్రామంలో తుఫాను ఈదురు గాలుల వల్ల వల్ల భారీ చింత చెట్టు వేర్లతో సహా పడిపోవడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయినవి.ఇకపోతే పత్తి చేలు పూత పిందె దశకు వచ్చిన తరుణంలో భారీ వర్షాలు తీవ్ర విఘాతాన్ని మిగిల్చాయి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తీరు . మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో రైతులు మిర్చి సాగు తగ్గించి పత్తి వరి పంటలు సేద్యం చేశారు కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి వంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. ఇటీవల గత నెల రోజులకు పైగా రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఇబ్బంది



పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి పత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పత్తి తీసే దశలో ఈ భారీ వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు

# చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

వైరా టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవా

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులు డి రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ , చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు లు అన్నారు. రాష్ట్రం లో వ్యవసాయ సీజన్ కు చెరుకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. 2014 15 ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 1,25,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు కాగా 2025 26 వ సీజన్లో కేవలం 50 వేల ఎకరాల లోపు మాత్రమే సాగు అవుతుంది. తెలంగాణ రాష్ట్రం లో మొత్తం సాగు విస్తీర్ణం 1కోటి 32 లక్షల ఎకరాల్లో చెరుకు 0.5 శాతం కూడా లేదు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం, వర్షాభావ పరిస్థితులు, కోతుల సమస్యతో సాగు ఖర్చులు



పెరిగి, కూలీల కొరత నేపథ్యంలో చెరకు సాగు తగ్గింది. గతంలో చెరుకు టన్ను కి 8.5 పంచదార రికవరీ పై ధర !! నిర్ణయించగా మొదట 9.5 !!కు నేడు 10.5!! రికవరీ బేస్ పై ధర నిర్ణయం మూలంగా రైతులకు 8.5!! పైన ఉన్న రికవరీ కి అదనంగా డబ్బులు చక్కెర పరిశ్రమ చెల్లించాల్సి ఉండగా 10.5 కు పెంచ డంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాభావ పరిస్థితుల్లో, తెగుళ్ళు వైరస్ లు కారణంగా రికవరీ తగ్గి రైతులు వచ్చే డబ్బు లో కోత పడింది. దేశవ్యాప్తంగా చెరకు దిగుబడులు తగ్గాయి. రాష్ట్రం లో 12 చెక్కెర పరిశ్రమలు ఉండగా కేవలం 7 మాత్రం ఈ సీజన్లో క్రషింగ్ కి అవకాశం ఉంది, నేడు ,25 నుంచి 50 వేల టన్నుల అవకాశం ఉంది. సాగు విస్తీర్ణం తగ్గడల వలన వీటి భవిష్యత్తు కూడా ప్రమాదం లో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్ధరణ ప్రయాత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదు అని అన్నారు . రాంబాబు మాట్లాడుతూ.. చెరకు టన్ను ధర రూ 5000 నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్ను కు రూ 1000 బోనస్ చెల్లించాలి అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు రైతులకు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నర్సింహ్మా రావు, తోటకూర రాజు, ఎనమద్ది రామకృష్ణ నెల్లూరు నాగేశ్వరరావు లక్ష్మీ మ్మనారాయణ, ఎనమద్ది లెనిన్ సంగన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు..అప్రమత్తంగా ఉండాలి..ఎస్ఐ సంధ్య.

ఏన్కూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త :



మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేప థ్యంలో మండలములోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సంధ్య సూచించారు.మొంథా తుఫాన్ ప్రభావంతో రాబోయే రెండు రోజులలో విస్తారమైన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మం డలంలో విస్తారంగా వర్షాలు కురవడంతోచెరువులు..వాగులు..వంకలు..కాలువలు.. పొంగే ప్రమాదం ఉన్నందున ఈత..చేపల వేటకు ఎవరు కూడా వెళ్లరాదని..ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు శిథిలావస్థలో ఉన్న వంతెనలపై వరద ప్రభావం ఉన్న రోడ్లపై ప్రయాణం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాలు..చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామ ని కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూ చించారు. ఏ వైనా అత్యవసర పరిస్థితులలో 100 నెంబర్ కు డయల్ చేయాలని ఎస్ఐ సంధ్య కోరారు. మండల ప్రజల కోసం 24 గంటలు పాటు అందు బాటులో ఉండి సేవ చేస్తామని అన్నారు.ప్రజలు అందరూ సురక్షి తంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డుపైకి వచ్చిన అలుగు చెరువు వరద నీరు

ఏన్కూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త :





మండలంలో కురుస్తు న్న వర్షాలకు మూలంగా వాగులు..వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.రహదారులపై వరద ప్రవహించడంతో పూర్తిస్థాయిలో రాకపోకలు స్తంభించాయి.మండల కేంద్రం నుండి తిమ్మారావుపేట వెళ్లే రహదారి రాకపోకలు బంద్ జరిగాయి.తూతక్కలింగ న్నపేట గ్రామ సమీపంలో ఉన్న కల్వర్టు పైన వర్షపు నీరు ఒక్కసారిగా వరద రావడం తో ఎస్ఐ సంధ్య ప్రయాణికులు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చ ర్యలు తీసుకున్నారు.రోడ్లకీ ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంగా పెట్టించి చర్యలు చేపట్టా రు. తూతక్కలింగన్నపేట గ్రామ సమీపంలో ఉన్న అలుగు చెరువు వరద పొంగిపొర్లడం వల్ల సుమారు 20 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగాయి. గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణం అంతా నీటమయమైంది. రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య ఉన్న రాళ్లు వాగు పొంగి ప్రవహించడముతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జన్నారం..ఆరికా యలపాడు గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి ప్రవహించడంతో రాకపోకలు పూర్తి గా నిలిచిపోయాయి. జన్నారం..గ్రామ సమీపంలో ని ఉన్న నిమ్మ వాగు నుంచి ఒక్కసారిగా నీరు పొంగి పొర్లి వంతెన రోడ్డుపైకీ ఉధృత ముగా ప్రవహిస్తుండడంతో ఆ సమయంలో అంజనాపురం నుంచి ఏనుకూరు వస్తు న్న డీసీఎం వ్యాను వరద నీటికి వాగులో కొట్టుకుపోయింది. అశ్వారావు పేట గ్రామానికి చెందిన డ్రైవర్ మురళి (30) వాగు లో కొట్టుకుపోయాడని స్థానికులు తెలిపారు. .ఈ సమాచారం తెలుసుకున్న ఎన్ డిఆర్ ఎ ఫ్ బృందాలను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## అష్టగుర్తి వద్ద రాళ్లవాగు ప్రవాహంప్రజల అప్రమత్తంగా ఉండాలి

వైరా రూరల్ అక్టోబర్ 29 ప్రభాత వా

తుఫాను ప్రభావంతో బుధవారం తెల్లవారుజాము నుంచి కురిసిన కుండపోతు వర్షానికి వైరా మండలం అష్టగుర్తి రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది ఖివాగునీటితో నిండి పొంగడంతో అష్టగుర్తి వైరాకు రాకపోకలు నిలిచిపోయాయి.వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు రాళ్లవాగు ప్రవాహాన్ని పరిశీలించారు వాగుకు అడ్డంగా ట్రాక్టర్ నిలిపి రాకపోకలను బందు చేయించారు

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తుఫాన్ వర్షం ఈదురు గాలులతో చేతికొచ్చిన పంటలు నీటి పాలయ్యాయి ముఖ్యంగా వరి పత్తి మిరప మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వైరా మండలంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 88.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందిఖితుఫాన్ ప్రభావంతో వైరా రిజర్వాయర్ కు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

వైరా టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైరా మున్సిపాలిటీ 14వ వార్డు జై భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పమ్మి దాస్,కాకాటి నరసింహారావు, కుక్కల నాగభూషణం, శాంతినగర్ మాజీ వార్డ్ నెంబర్ మోదుగు లక్ష్మయ్య, పింగళి చలపతి కరిష్ రమేష్,వినోద్ కుమార్ మోదుగు సురేష్ గజ్జల రామకృష్ణ, పి నరేష్ పమ్మి దావీదు, పమ్మి రాముడు, నల్లగట్ల సాయి, కొమ్ము చిన్న (లక్ష్మణ్) గొడ్డు గొర్ల ఉపేంద్ర, వినయ్ కుమార్, దానేలు,కొమ్ము రాముడు (పెద్దోడు)కొమ్ము ఉపేంద్ర, పమ్మి నాగరాజు, పమ్మి విజయరాజు, పమ్మి సైదులు, పమ్మి సురేష్, పమ్మి గోపాలరావు, పమ్మి కృష్ణ మోదుగు కృష్ణ కొమ్ము విజయ్ పమ్మి ఉపేందర్, పమ్మి రామ్ చరణ్ , పమ్మి నాగ శేషు అంతోటి పుల్లారావు ,ఎక్కిరాల నిఖిల్ గంగోలి నాగరాజు, గంగోలి నరసింహారావు, కాంపల్లి రాజేష్, కొమ్ము రవి,షేక్ అప్రోచ్, షేక్ జానీ,బాలు కాలనీ,వాసులు మహిళలు,జై భీమ్ వారియర్స్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించిన సబ్ కలెక్టర్, తహశీల్దార్

పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాజెక్ట్ ను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రాంగణంలో సమగ్ర ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లోని వరద పరిస్థితులు, నీటి నిల్వ స్థాయిలు, ప్రవాహ నియంత్రణ వ్యవస్థలు, అలాగే భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను విపులంగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో



ఇతర అధికారులు పాల్గొన్నారు.




## సెలెక్ట్ అయినా వారికి ఆఫర్ లెటర్లుఇచ్చిన ఎమ్మెల్యే..

సత్తుపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త :

సింగరేణి సహకారం, టాస్క్ ప్రోత్సాహంతో సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో ఈనెల 26వ తేదీన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల నేతృత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎంపికై నా కొందరు నిరుద్యోగయువత యువకులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు నియామక పత్రాలను అందించారు. నియోజకవర్గ స్థాయిలో



నిరుద్యోగులకు నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 80 కంపెనీలు పాల్గొని 4,611 మందికి ఉద్యోగ అవకాశాలు అయ కంపెనీలు కల్పించాయి. ఆరోజు సెలక్ట్ అయిన యువతీ యువకులు నియామక పత్రాలును కొందరికి ఎమ్మెల్యే స్వయంగా క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. చదువుకొని ఉద్యోగాల కోసం హైదరాబాద్ చుట్టూ తిరుగు తు ఇబ్బంది పడుతున్న విద్యావంతులై యువత యువకులను దృష్టిలో పెట్టుకొని నేరుగా కంపెనీలను సత్తుపల్లికి రప్పించి ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఉద్యోగాలు పొందినటువంటి యువత యువకులు మంచిగా విధులు నిర్వహించి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సెలెక్ట్ అయిన యువతి, యువకులను కోరారు.

## సత్తుపల్లిలో 40 మిల్లీమీటర్ల వర్షపాతం..

- తుఫాన్ వల్ల వరి, పత్తి, రైతులకు నష్టం...
- కిష్టారం అన్నపురెడ్డిపల్లి గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- తుఫాన్ పరిస్థితులను గ్రామాల్లో పరిశీలించిన తహసిల్దారు..

సత్తుపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త :

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి తీవ్రమైన గాలితో పాటు ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షానికి చేతికొచ్చిన వరి పంట, పత్తి రైతులకు నష్టం వాటిల్లినట్టు రైతులు పేర్కొంటున్నారు. ఈ తుఫాను ప్రభావం వల్ల సత్తుపల్లి తో పాటు పలు గ్రామాల్లోని ప్రజానీకానికి జనజీవనానికి ఆటంకం కలిగింది. సత్తుపల్లిలో 40 మిల్లీమీటర్ల వర్షపాతం గా నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి, యంసూరు ,పెనుబల్లి ,కల్లూరు, తల్లాడ, మండలాల్లో పలు గ్రామాల్లోని వరి పంట చేతికొచ్చి కోత దశలో ఉన్న ఈ పంట తీవ్రమైన గాలి దుమ్ముతో వచ్చిన తుఫాను వల్ల వరి వాలిపోయి దెబ్బతిన్నని, అలాగే పత్తి పంట సైతం వర్షం వల్ల రంగు మారి నష్టం వాటిలిందని పత్తి రైతులు సైతం లబోదిబో అంటున్నారు. ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చిన తరుణంలో పకృతి తుఫాన్ రూపేనా అన్నదాతపై ఇరుసుకు పడటంతో దిక్కు తోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.



- గ్రామాల్లో పర్యటించిన తాసిల్దారు...

తుఫాను ప్రభావం వల్ల తెల్లవారులు ఏడతెరపి లేకుండా కురిసిన వర్షం వల్ల లోతట్టు ప్రాంతాల గ్రామాలు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు సత్తుపల్లి తాసిల్దారు పున్నం సత్యనారాయణ కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశారు. వర్షం వల్ల ఎడతెరపి లేకుండా పైనుంచి కురిసిన వర్షానికి కిష్టారం చెరుకుపల్లి సమీపంలోని వాగు పొంగటంతో రాకపోకలను తాసిల్దార్ దగ్గరుండి నిలుపుదల చేయించారు. ఈ వర్షపు నీరు తగ్గేంతవరకు వాహనాలు గాని ప్రజలు గాని వాగు నుంచి ఎవరో దాటోదని కిస్తారం గ్రామపంచాయతీ సెక్రటరీ రమణను ప్రదేశం వద్ద ఉండమని తాసిల్దార్ ఆదేశించారు. అదేవిధంగా మండలంలో ఈ తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ ఎలాంటి ఆస్తి నష్టంగానే ప్రాణం నష్టం, పశువుల నష్టం గాని జరగలేదని తాసిల్దార్ పి.సత్యనారాయణ ప్రభాతవార్తకు తెలిపారు.

తుఫాను ప్రభావం వల్ల గాలితోపాటు వచ్చిన వర్షంతో చేతికొచ్చిన వరి పంట కొంతమేర, పత్తి రైతులకు వర్షం వల్ల రంగు మారే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఈ పంట రైతులకు కొంత నష్టం జరగవచ్చు అని ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో తల్లాడ మండలంలోని దాదాపు 15 వేల ఎకరాల్లో పత్తి పంట రైతులు సాగు చేశారని అన్నారు. ఇప్పటివరకు రైతులకు ఈ వర్షం వల్ల నష్టం జరగలేదని, మరో రెండు రోజుల గనక గాలి, వాన ,కొనసాగితే రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## కల్లూరు పుల్లయ్య బంజర మధ్య రాకపోకలు బంద్



కల్లూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

కల్లూరు శివాలయం ప్రాంతంలో రహదారిపై భారీ వృక్షం నేలకొరవడంతో పాఠశాలకు ఇబ్బంది కలుగగా ఆర్ అండ్ బి అధికారులు అందుబాటులో లేకపోవడంతో కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు దగ్గరుండి వృక్షాన్ని తొలగింప చేస్తూ బాటసారిలకు మార్గం సుగమం చేశారు. ఈ సందర్భంగా బాటసారులు మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి శ్రీరామ్ లైఫ్ ప్రతిభా పురస్కారం

పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



హైద్రాబాద్ హైటెక్ సిటీలో జరిగిన శ్రీరాం లైఫ్ ప్రతిభా పురస్కారాలు 2025 కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ కి చెందిన శీలం జయశ్రీ 579/600 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో టాపర్గా నిలిచినందుకు ప్రతిభా పురస్కారాన్ని గెలుచుకుంది. సర్టిఫికెట్ మెమొంటోతో పాటు 30 వేల రూపాయల క్యాష్ అవార్డు అందుకుంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జయశ్రీని పాఠశాల ప్రిన్సిపల్ టీ బి రూపస్, అధ్యాపక బృందం అభినందించారు.

## దాతృత్వం చాటుకున్న జూయాలజీ లెక్చరర్ దంపతులు

కల్లూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన జూయాలజీ లెక్చరర్ కోట కిరణ్ కుమార్ నాగవేణి దంపతుల కుమార్తె కోట సుమన్య జన్మదినం సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు చేసే సేవా కార్యక్రమాలు చూసి స్పందించి నోటుబుక్స్ సేకరణ ఒక పలక..ఒక బలపం..ఒక పుస్తకం మన లక్ష్యం లక్ష పుస్తకాలు




కార్యక్రమానికి విద్యార్థులకు అందించమని 50 నోటుబుక్స్,30 పెన్సిల్స్ స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి అందించారు. చిన్నారి సుమన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ, కిరణ్, నాగవేణి దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్, వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే..

- అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావద్దు..

సత్తుపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. నేటినుండి రెండు రోజులు పాటు అతి భారీ వర్షాలు ,తీవ్ర గాలులు, వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలనివిద్యుత్, త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు,చెరువులు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే శిథిలావస్థ ఇళ్ళు,భవనాలలో ఉన్నవారిని అప్రమత్తంగా ఉంచేలా చర్యలుతీసుకోవాలినిఅవసరం అయితే వారిని పునరావస్థ కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు , అధికారులకు సమాచారం అందించాలని ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరుతున్నారు.

## నేడు జరిగే మహాపడి పూజకు సర్వం సిద్ధం...

- ఏర్పాట్లు పరిశీలించిన ఐడీసీ చైర్మన్ మువ్వ

సత్తుపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్క్ ఎదురుగా ఉన్న హరిహరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయం నందు గురువారం నిర్వహించనున్న దశమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు స్వామి తలపెట్టిన మహా పడిపూజ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి హాజరై స్వామివారి యొక్క ప్రవక్తలను స్వాములకు వివరించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకట్ సురేష్ ఆచార్యులు, గురు స్వామిద్రోణంరాజుమల్లికార్జున చర్మ స్వామి, ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దోసపాటి రామలింగేశ్వర రావు, బొంతు శ్రీనివాసరావు, కోశాధికారి గుండు ఉమామహేశ్వరరావు, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ ల ఆధ్వర్యంలో స్వాములకు భవానీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం జరిగే మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాట్లను రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు స్వామి బుధవారం పరిశీలించి ఆలయ కమిటీకి తగు సూచనలు ఇచ్చారు. తుఫాన్ కారణంగా స్వాములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమీపంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గురువారం జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి సత్తుపల్లి ప్రాంత , చుట్టుపక్కల,స్వాములతో పాటు వైట్ స్వాములు కు దాదాపు పదివేల మందికి మహా అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.



# అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నాం...

### ఎప్పటికప్పుడు సిబ్బందిని అలర్ట్ చేస్తున్నాం

### పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించిఎస్ఈ

### మంగళంపూడి వెంకటేశ్వరరావు

*కూసుమంచి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :*

మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జలాశయాలు, నీటి ప్రవాహం ఎక్కువ ఉండే కాలువలు, వాగులు తదితర ప్రాంతాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా నీటిపారుదల ఎస్ఈ



మంగళంపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పాలేరు రిజర్వాయర్ ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. గత అనుభవాలను గమనంలో ఉంచుకుని ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉన్నామని, పాలేరు రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతాలనుంచి వరద రానున్న నేపథ్యంలో అన్నిరకాల ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ను నిలిపి వేసామని తెలిపారు. గాడ్ బోల్ గేట్స్ ఓపెన్, ఎస్కేప్ గేట్లు ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని జలాశయాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ, అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. జలాశయంకు వస్తున్న నీళ్లను ఎప్పటికప్పుడు దిగువకు వదులుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వరరావుతో పాటు, జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ తేజావత్ వెంకట్రాం, ఈఈ రమేష్ రెడ్డి, లస్సర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం నేలకొరిగిన పంట పొలాలు

*నేలకొండపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. ఈ తుఫాన్ ప్రభావంతో నేలకొండపల్లి మండలంలో భారీ నష్టం వాటిల్లింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలు, ఈదురుగాలులలకు బోదులబండ, చెన్నారం, రాజేశ్వరపురం, మూటాపురం, నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, చెరువుమాదారం తదితర గ్రామాల్లో కోతకు



సిద్ధంగా ఉన్న వరి పంట పూర్తిగా నేలకొరిగింది. చేతికందిన పంట నీట మునగడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. వివిధ గ్రామాల్లోని చెరువులు నిండుకుండలుగా మారాయి. వాగుల్లో వరద నీరు జోరుగా ప్రవహిస్తోంది. ఇది ఇలా ఉంటే నేలకొండపల్లిలో వ్యాపార, వాణిజ్య సముదాయా లలో వ్యాపారాల కార్య కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. జోరుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు కదలని పరిస్థితి నెలకొంది. ఈ తుఫాను వలన ప్రజల జీవన విధానంకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది.

# మొంథా' తుఫాన్ ప్రభావంతో రైతుల కలలన్నీ నీటిలో కలిసిపోయాయి...

### చేతికొచ్చిన పంటలన్నీ నీటిపాలు..

### తీవ్ర నష్టంలో రైతన్నలు...

### నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.!..

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 29(ప్రభాత వార్త)*





మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షం, ఈదురుగాలులకు మండల పరిధిలోని!!రైతులు తీవ్రంగా నష్టపోయారు. తుఫాన్ తాకిడికి రైతుల కలలన్నీ నీటిలో కలిసిపోయాయి. 'మొంథా' తుఫాన్ ప్రభావంతో తిరుమలాయపాలెంలో అనేక గ్రామాలలో వర్షం బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులు, కుండపోత వర్షాలు వరి పొలాలను ముంచెత్తాయి. బచ్చోడు, కాకరవాయి, జూపెడ, బీరోలు, హాస్నాబాద్, సుబ్లేడు, తాళ్ళచెరువు, తో పాటు మరికొన్ని గ్రామాలలో వందల ఎకరాల వరి పంట నేలమట్టమైంది. కంకుల దశకు వచ్చిన వరి మొక్కలు నీటిలో తేలుతూ ఉండగా, రైతుల కళ్లలో కన్నీటి ధారలు పారుతున్నాయి. చేతికొచ్చిన పంటలన్నీ నీటిపాలు కావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ల ముందే పోతుంటే గుండె పగలక మానదు అంటున్నారు రైతులు. ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు నష్టం జరిగిందని వారు వాపోతున్నారు. ముందుగా 40 బస్తాలు దిగుబడి రావాల్సిన పొలాలు ఇప్పుడు 10 నుండి 15 బస్తాలకు కూడా తగ్గిపోయే పరిస్థితి కనిపిస్తోందని, నీరు నిల్వ ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావం మండల పరిధిలోని గ్రామాలన్నీ జలమయమయ్యాయి. ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక గ్రామాల్లో వరి, పత్తి, మిరప, కూరగాయల సాగులు నాశనమయ్యాయని రైతులు కంగారుపడుతున్నారు.

**నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.!..**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి.**

!నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణ సహాయం అందించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కోరుతున్నారు. తుఫాన్ తగ్గిపోయినప్పటికీ, దాని గాయాలు మాత్రం రైతు గుండెల్లో ముద్రపడ్డాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద నష్టం ఎప్పుడూ చూడలేదని, ఎకరానికి వందల కిలోల వరి నీటిలో కలిసిపోయిందని, రైతుల జీవితం మొత్తం ఈ పంటపైనే ఆధారపడి ఉందన్నారు. కనుక క్షణమే ప్రభుత్యం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణ సహాయం అందించాలని వారు కోరారు.




# రైతులు అధికారుల సూచనలు పాటించాలి..

### మండల ఏవో రామడుగు వాణి

*కూసుమంచి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :*

మండలంలో వరి సాగుచేస్తున్న రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఏవో వాణి సూచించారు. బుధవారం మండలంలోని



పోచారం, హట్యాతండ, పెరికసింగారం, జక్కేపల్లి గ్రామాలలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పొలాలను రైతులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పొలంలో నీటిని వెంటనే తీసివేయాలని, గింజ తయారై కోతకు సిద్ధంగా ఉన్న పొలాలు నీట మునిగినట్లయితే.. లీటరు నీటికి 50 గ్రాములు చొప్పున ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే గింజలు మొలకెత్తకుండా ఉంటాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### కూసుమంచి ఎస్సై నాగరాజు మొంథా తుఫాన్ వల్ల

### అతి భారీవర్షాలు

*పాలేరు ఆర్సీ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :*

మొంథా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో కూసుమంచి మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు తెలిపారు. నీటితో నిండిన రహదారులు, వాగులు దాటే



ప్రయత్నం చేయరాదని తెలిపారు. వరద నీళ్ల ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంటే ముందుగానే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను తాకరాదని, వాటి దగ్గరకు కూడా వెళ్ళరాదని, ఇల్లు చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీలను శుభ్రం చేసుకోవాలని కోరారు. భారీ వర్షాలు నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువలన చెట్ల కింద, ఖాళీ ప్రదేశాలలో నిలబడి ఉండరాదన్నారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసువారి సూచనలను పాటిస్తూ భారీ వర్షాలకు సంబంధించి ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పోలీస్ వారికి డయల్ 100నంబర్ కు సమాచారం తెలియజేయాలని కోరారు.

# మసీదులో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

*కూసుమంచి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త) :*

కూసుమంచి శివారులోని మసీదులో అక్టోబర్ 27న రాత్రి మైక్, యాంప్లిఫ్లేయర్ అపహరణకు గురైనట్లు మసీదు కమిటీ సభ్యుల ఫిర్యాదుమేరకు దర్యాప్తు చేపట్టిన కూసుమంచి పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు..మసీదు కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు బుధవారం ఉదయం చేగొమ్మ క్రాస్ రోడ్డువద్ద అనుమానంగా తచ్చాడుతున్న మోహన్ నిషాద్ (25) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా 27వ తేదీన రాత్రి మసీదు తాళం పగలగొట్టి మైక్, యాంప్లిఫ్లేయర్ దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. వాటిని బుధవారం ఖమ్మంలో విక్రయించేందుకు వెళుతున్న క్రమంలో పోలీసులు పట్టుకున్నారని ఎస్సై తెలిపారు. తాను కూసుమంచిలోని ఓ ఫర్నీచర్ షాపులో మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నానని, జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిందితుడు తెలిపాడన్నారు. తన పేరు మోహన్ నిషాద్ (25), తండ్రి రుదల్ నిషాద్, వృత్తి : ఇనప బీరువాల తయారీ, బెల్కొండ గ్రామం, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం, అని తెలియజేసి నేరం ఒప్పుకున్నాడని ఎస్సై నాగరాజు తెలిపారు. కేసు నమోదు చేసి, మైక్, ఆహుజా కంపెనీ యాంప్లిఫ్లేయర్ స్వాధీనం చేసుకుని, నిందితున్ని రిమాండ్ చేయడం జరిగిందన్నారు.

# మెడికల్ వ్యర్థాల నిర్వహణ ఖచ్చితంగా పాటించాలి



**జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 29(ప్రభాతవార్త)

జిల్లా లోని అన్ని ప్రవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ వ్యర్థలా నిర్వహణ ఖచ్చితంగా పాటించాలని అదనపు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజ్ఞా మీటింగ్ హాల్‌లో అదనపు కలెక్టర్ డా. శ్రీజ అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బయో మెడికల్ బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ (బయో మెడికల్ వేస్ట్ మానేజ్మెంట్) పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ... బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం, వైద్య, సంబంధిత కార్యకలాపాల ద్వారా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సురక్షి తంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ రక్షణను కాపాడడం అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో 37 ప్రభుత్వ వైద్య సంస్థలు, 592 ప్రైవేట్ ఆసుపత్రులు, ఒక వెటర్నరీ హాస్పిటల్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) లైసెన్స్ పొంది నవని తెలిపారు. అదనం గా 4 వాహనాలు బయో మెడికల్ వ్యర్థాల సేకరణ మరియు రవాణా కోసం అందుబాటులో ఉన్నాయని వివరించారు. వైద్యశాలలు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016ను కచ్చితంగా పాటించాలని, వ్యర్థాలను మూల స్థాయిలోనే నాలుగు రంగుల కేటగిరీలలో (పసుపు, ఎరుపు, తెలుపు, నీలం) వేరు చేయాలని సూచించారు. మూడు విభాగాలు కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. వచ్చే నెల రెండవ వారంలో గౌరవనీయ కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మరో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా జిల్లా వ్యాప్తంగా వైద్య వ్యర్థాల సక్రమ నిర్వహణకు పునాది వేయడం, పర్యావరణ పరిరక్షణ దిశగా మరింత బలోపేత చర్యలు తీసుకోవడం లక్ష్యంగా నిర్ణయించ బడింది.

ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి , గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరిం టెండెంట్ ఎం. నరేందర్ , ఐ.ఎం.ఏ. కార్యదర్శి డాక్టర్ ఎం. కోటేశ్వరరావు , డీ.సీ.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర గౌడ్ , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందు నాయక్, డాక్టర్ పి. వెంకటరమణ, డాక్టర్ పి. రామా రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఆర్. రవీందర్ , శ్రీ షారుఖ్ గజ్దర్ (ఏడబ్ల్యూఎం కన్సల్టెంట్), ఎం. శ్రీనివాసరావు (పర్యావరణ ఇంజనీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్) అధికారులు పాల్గొన్నారు.



## పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్,ప్రభాతవార్త

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడం తో స్థానిక పోలీసులను ఎన్‌డీఆర్ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులే

**విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ దాడి దుర్మార్గపుచర్య**

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**

**దాడిని ఖండిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో భారీ నిరసన ర్యాలీ**

**విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**




ఖమ్మం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచం లోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మోనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మోనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్‌లో మావోయిస్టుల లొంగుబాటు

**బీజాపూర్‌లో 51 సుకుమాలో 21రెండేళ్లలో 11 వేల మంది జన జీవనంలో కలిసారు**



చర్ల, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతుంది. ఆపరేషన్ కగార్ తో ప్రాణాలు పొగొట్టుకోవడం కన్నా జన స్రవంతిలో కలిసి జీవించడమే ఉత్తమమైన మార్గం అని భావించిన మావోయిస్టులు అడవిబాట వీడుతున్నారు.తాజా భుదవారం సుకుమా జిల్లాలో ఆయుధాలతో సహ 21 మంది మావోయిస్టులు లొంగిపొగా బీజాపూర్ జిల్లాలో 51 మంది మావోయిస్టులు లొంగిపొయారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న పునరావాసం పునరుజ్జీవనం విధానం క్రింద ఈ లొంగుబాట్లు జరుగుతున్నాయని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ లు తెలిపారు. మావోయిస్టులు కార్యకర్తలు హింస మార్గాన్ని విడాలని అన్నారు.అజ్ఞాతంలో ఉన్న వారు ఇదే మార్గాన్ని ఎంచుకొని ప్రజా జీవనంలో కలవాలని సూచించారు.బీజాపూర్ లోలొంగిపొయిన వారిలో 9 మంది మహిళలు మ 42 మంది పురుషులు ఉన్నారు, వీరిపై 66 లక్షల రివార్డు ఉందని ప్రకటించారు.పిఎల్ జిఏ బెటాలియన్, కంపెనీ 1, 2 మరియు 5 సభ్యులు, ఏరియా కమిటీ పార్టీ, ప్లాటూన్ మరియు శిశిది జనతా సర్కార్‌తో అనుబంధించబడిన వారని తెలిపారు. సుకుమా జిల్లా పోలీస్ అధికారుల ఎదుట 21 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహ లొంగిపొయారు.పోలీసుల కథనం ప్రకారం, 2025 సంవత్సరంలో ఇప్పటివరకు, 461 మంది మావోయిస్టులు ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చారని, 138 మంది మావోయిస్టులు మరణించారని మరియు 485 మందిని అరెస్టు అయినట్లు ఘనాంకాలు తెలుపుతున్నాయి.2024 నుండి మొత్తం 650 మంది మావోయిస్టులు లొంగిపోయారని అధికారులు వెల్లడించారు.

## కామేపల్లి లో అకాల వర్షం.. రైతన్నల పాలిట శాపం తడిసిన పంటలు...



*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
మొంథా తుఫాను ప్రభావంతో కామేపల్లి మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారు జాము నుండి సాయంత్రం వరకు కుండ పోతగా భారీ వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా వర్షం కురవడం జరిగింది.అకా ల వర్షాలు




రైతుల పాలిట శాపంగా మా రాయి.గాలి వాన బీభత్సం కారణంగా వరి మొత్తం నేల వాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికి వచ్చిన వరి పం ట నీళ్ల పాలు అవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.పత్తి పంట కూడా ఈ వర్షంతో భారీగా దెబ్బతింది.పంట తడిసి దెబ్బతిని నేల పాలు కావడంతోరైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో పంటపై పెట్టిన పెట్టుబడులు.. తెచ్చిన అప్పులు తీరక తిరిగి నష్టాలు ఊబిలోకి నెట్టివేసిందని మనోవేదన చెబుతున్నారు.ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించి ఆదుకో వాలని రైతులు కోరుతున్నారు.

## భారీ వర్షాలకు పొంగి పొర్లిన వాగులు, చెరువులు రాకపోకలకు అంతరాయం




*తల్లాడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*
మొంథా తుఫాన్ ప్రభావం వలన తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం కలగగా, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, గొల్లగూడెం, వెంగన్నపేట గ్రామాల ప్రజలకు అంతరాయం కలగగా, బిల్లుపాడు వద్ద వాగు పొంగి పొర్లుతుండటంతో ట్రాక్టర్ ఇంజన్లను అడ్డుపెట్టి సిబ్బందిని ఏర్పాటు చేశారు. అన్నారుగూడెం పంచాయితీ కార్యాలయంలో అవాసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత, డిఎల్‌పిఓ రాంబాబు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏ.సురేష్‌బాబు, పంచాయితీ కార్యదర్శులు గ్రామాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, పంచాయితీ కార్యదర్శులు, జీపీఓలు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు నిలిచిపోయిన రాకపోకలు



*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాత వార్త:*
తుపాను ప్రభావంతో బుధవారం తెల్లవారుజాము నుండి కుండపోతగా కురిసి భారీ వర్షానికి కామేపల్లి మండ లం బండిపాడు స్టేజి సమీపం లోని పొన్నెకల్లు బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు వరద నీటితో నిండి పరవళ్లు తొక్కడంతో ఖమ్మం జిల్లా కొత్త లింగాల మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు మళ్లింపు మార్గంలో తమ ప్రయాణాలు సాగిస్తున్నారు.తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఐబి డీఈ బి.శంక ర్, ఏఈ, ఏ వో బి.తారా దేవి, సింగరేణి రూరల్ సీఐ ఎన్. సాగర్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎండి ఫజల్, ఏ.రాంబాబు, ప్రవీణ్, వసంత, పంచాయతీ సిబ్బంది బుగ్గ వాగును సంద ర్శించారు.ఎటువంటి ప్రమాదా లు చోటు చేసుకోకుండా బుగ్గ వాగు వద్ద ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్, పంచాయతీ సిబ్బంది వాగు వద్ద పహార కాస్తున్నారు. ప్రమాద హెచ్చరికలను ఎప్ప టికప్పుడు తెలియజేశారు.

## ప్రజలు అప్రమత్తం గా ఉండాలి : జడ్పీ సీఈవో



*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
మొంథా తుఫాన్ ప్రభావంతో కుండపో తగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జెడ్పీ సీఈవో దీక్షారైనా కోరారు.ఉధృతంగా ప్రవహిస్తున్న కామేపల్లి మండలం బండిపాడు స్టేజి సమీపంలోని పొన్నెకల్లు బుగ్గ వాగును బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవా హ పరిస్థితిపై అధికారులతో సమీక్షి ంచా రు.ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు కూడా చేశారు.పాత లింగా పెద్ద చెరువును కూడా పరిశీలించారు. వరద ప్రవాహం వలన చెరువు కట్ట దెబ్బ తినకుండా తీసుకోవాల్సి న చర్యలపై అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సిఐ ఎన్.సాగర్,కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్.పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్,ఏవో బి.తారా దేవి, పోలీస్,పంచాయతీ సిబ్బంది తదితరు లు పాల్గొని ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షి స్తున్నారు.వాగు ప్రవాహం వల ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుం డా వారు అన్ని చర్యలు తీసుకుంటున్నా రు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవా*



లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ ౹ సౌభాగ్యవతి లక్ష్మీ ౹ సాయి దీపిక నూతన వధూవరులను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సొసైటీ అధ్యక్షులు బి.రాజశేఖర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపమురళీకృష్ణ ఉంద్రు శ్యాంబాబు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మిట్టపల్లి నాగిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పొదిలి హరినాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ గ్రంధి ప్రవీణ్ కుమార్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి రాఘవరావు పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి వెంకటేష్ రజిని నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి ౹ దంపతులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ పెంట్యాల భాస్కరరావు వనమా మల్లికార్జునరావు కట్టా కృష్ణార్జునరావ్ చింతలపూడి వెంకటేశ్వరావు చెరుకూరి శ్రీనివాసరావు చెరుకూరి చలపతి షేక్ లాల అహ్మద్ బంధువులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు వేములపల్లి మిట్టపల్లి వారి కుటుంబ సభ్యులు తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు

## విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలవర్చుకోవాలి

*కారేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త*



విద్యార్థులు ప్రధానంగా పోటీ పరీక్షలకు సంసిద్ధమైనందుకు వీలుగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలవర్చుకోవాలని మోటివేషన్ స్పీకర్స్ డి రంజిత్ డి ప్రభాకర్లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు వైరా శాసనసభ్యులు మాలోతి రామదాసు నాయక్ సహకారంతో బుధవారం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూవ్యక్తిత్వ వికాసం విద్యార్థుల స్వీయఅవగాహన, భావోద్వేగ మేధస్సు మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా వారి మొత్తం శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు ఇది మానసిక ఒత్తిడి, ఎదురుదెబ్బలు వ్యక్తుల మధ్య సంఘర్షణలను సమర్థవంతంగా నిర్వహించడానికి విద్యార్థులను ఎదుర్కోవడానికి యంత్రాంగాలను సన్నద్ధం చేస్తుందని తెలిపారు ఇది మెరుగైన మానసిక ఆరోగ్యం భావోద్వేగానికి దారితీస్తుందన్నారు. విద్యార్థులకు ప్రధానంగావృత్తిపరమైన సన్నద్ధత:క్యాంపస్ ప్లేస్మెంట్స్ కోసం ఇంటర్వ్యూ నైపుణ్యాలు, సివి తయారీ, గ్రూప్ డిస్కషన్లో మెరుగుపడటం జరుగుతుందన్నారు. విద్యార్థువ్యక్తిగత అభివృద్ధి:స్వీయఅవగాహన, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంసమర్థవంతంగా ఒత్తిడిని సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య ఎంపీడీవో శ్రీనివాసరావు ఎమ్మార్వో ఏ రమేష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల అధ్యాపకులు అన్నపూర్ణ రామ వసంత షహీనా సుల్తాన్ పాల్గొన్నారు.

# తల్లాడ పట్టణ ప్రజలతో ఎన్‌హెచ్ అధికారుల చెలగాటం

*తల్లాడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*
తల్లాడ రింగ్ రోడ్డు విషయంలో నేషనల్ హైవే అధికారులు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గత మూడు నెలల నుండి రింగ్ రోడ్డు సెంటర్లో నీరు నిలిచి వాహన యజమానులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నేషనల్ హైవే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రింగ్ రోడ్డు నుండి దేవరపల్లి వెళ్ళే జాతీయ రహదారి, నేషనల్ హైవే రోడ్డుగా రూపాంతరం చెందడంతో ఇటు గ్రామపంచాయితీ, అటు రోడ్డు భవనాల శాఖా అధికారులు తమ పరిధిలో లేదని చేతులెత్తేయడంతో నేషనల్ హైవే అధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది. వర్షాలు లేని రోజు రింగ్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు రోడ్డుపై ఉన్న దుమ్ము పక్కనున్న దుకాణాల్లోకి రావడంతో వ్యాపారులు కంప్యూటర్లు పాడవడంతో పాటు, అనారోగ్యానికి గురవుతుండగా గత మూడు నెలల క్రితం అప్పటి తహశీల్దార్, ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శి నేషనల్ హైవే ఏఈకు నోటీసులు ఇచ్చి రింగ్ రోడ్డులో ఉన్న గుంతలు పూడ్చివేయాలని కోరగా, ఖమ్మం నుండి కొణిజర్ల వరకు మరమ్మత్తులు చేయడం జరిగిందని, త్వరలోనే తల్లాడలో పనులు పూర్తిచేస్తామని చెప్పి నేటి వరకు పట్టించుకోకపోవడంతో నేషనల్ హైవే అధికారులపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### గుంతలను పూడ్చించిన ఎస్సై, పంచాయితీ కార్యదర్శి...

ఇదిలా ఉండగా తల్లాడ రింగ్ రోడ్డు నుండి గంటకు వేలాది వాహనాలు దేవరపల్లి రహదారి వైపు వెళుతుండగా గుంతల వలన ప్రమాదాలు జరిగితే తమకు ఎక్కడ ఇబ్బంది అవుతుందోనని ఎస్సై ఎన్. వెంకట కృష్ణ టిప్పర్ల ద్వార కంకర్ తెప్పించగా పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు ట్రాక్టర్ ద్వారా గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో సమస్య కొంత మేరకు పరిష్కారమైనా నేషనల్ హైవే అధికారులు ప్రజలతో జీవితాలతో చెలగాటమా డుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.




ఏది ఏమైనా మండల అధికారులు నేషనల్ హైవే అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తల్లాడ పట్టణ ప్రజలు ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# వర్షాలకు వరదనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దు..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

*కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాత వార్త:*

జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు వరదనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు కొణిజర్ల మండలం పడిగేరు వాగు తుమ్మలపల్లి రహదారిలో ఉధృతితో ప్రవహిస్తున్న వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు ఇరువైపులా బారికేట్ లు, ట్రాక్టర్ లను అడ్డుపెట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని



శాఖల అధికారులు పూర్తి సంసిద్ధతతో, స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ వరద అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, కొణిజర్ల తహసీల్దార్ నారపోగు అరుణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు గ్రామాలు, పట్టణాలలో ప్రజల అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేసే ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షి తమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వాగులు వంకలు కాలువలు చెరువులు కుంటల వద్దకు ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు. శిధిలమైన భవనాలలో ఉండవద్దన్నారు. విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫార్మర్లు మోటార్లు విద్యుత్ స్తంభాలను తాకవద్దని ప్రజలు, రైతులకు వారు సూచించారు. అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రావద్దన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఈ మేరకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత

*మునగాల అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేసినట్లు తాసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా పెరిగిన నీటితో రహదారులు ఇబ్బందికరంగా ఉన్న చోట నిలిపివేసినట్లు తెలిపారు. మాధవరం నుంచి నేలమర్రి, తాడ్వాయి నుంచి వెంకటరాంపురం, కలకోవ నుంచి జగన్నాధపురం, వెళ్లేదారులు నిలిపివేశామన్నారు. మండల ప్రజలు అత్యవసర సమయాల తప్ప చిన్న పాటి పనులకు బయటకు వెళ్ళవద్దన్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఆయన హెల్ప్ లైన్ సెంటర్కు ఫోన్ చేసి ప్రభుత్వ అధికారుల సేవల పొందాలన్నారు. అప్రమత్తంతో ప్రజలు మెలగాలన్నారు. మండల వ్యాప్తంగా వరి పొలాలు నేలకొరకడం తప్ప ఎలాంటి పాక్షి క పూర్తిస్థాయిలో ఇబ్బందులు కాలేదు అన్నారు. ఇండ్ల ఇబ్బంది ఉన్న వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించి తాత్కాలికంగా వారికి నివాసం కల్పించినట్లు తెలిపారు.

## నేలకొరిగిన పంట పొలాలు-రైతన్న గుండెల్లో గుబులు

*అనంతగిరి అక్టోబర్ 29 ప్రభాత వార్త:*

ఆరుగాలం కష్టపడి పండించిన పంట గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నేలకొరిగినాయి. మండల వ్యాప్తంగా గ్రామాల్లో వర్షం కారణంగా ఈదురు గాలులకు పంటలు బాగాదెబ్బ తిన్నాయి.వానకాలం పంటలపై పంట సీజన్ మొదలుకొని నేటి వరకు ప్రకృతి సహకరించక రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి దక్కుతుందో దక్కదో అని రైతులు గుబులు చెందుతున్నారు.వాతావరణం సహకరించక పంటలు నేలకొరవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టి తీరా చేతికందే సమయంలో పంట చేతికి అందకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎలాంటి జీవనదారం లేని కొంతమంది కౌలు రైతులుగా మారి అప్పులు తెచ్చి పంట పొలాలను సేద్యం చేస్తున్నారు.అలాంటి కౌలు రైతులు నేడు పంట చేతికి అందేలా లేదని గగ్గోలు పడుతున్నారు.పెట్టిన పెట్టుబడి సైతం చేతికి వస్తుందా! రాదా! అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## కామేపల్లిలో 93.8 మి.మీ వర్షపాతం నమోదు

### జిల్లాలోనే ఇక్కడ అత్యధికంగా నమోదు



*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ ప్రభావంతో కామేపల్లి మండలంలో బుధవారం భారీ వర్షం కురి సింది.తెల్లవారుజాము నుండి సాయం త్రం 5 గంటల వరకు వర్షం కురిసింది. దీంతో 93.8 మి.మీ వర్షపాతం నమోద యింది.ఖమ్మం జిల్లాలోనే ఇక్కడ అత్యధి కంగా వర్షపాతం నమోదైనట్లు స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. భారీ వర్షాలు,తుఫాన్ ప్రభావం నేపథ్యం లో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. అత్యవసర చర్యలకు అధికారులు, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని కోరారు. మత్స్య కార్మికులు చేపల వేటకు వెళ్లవద్ద ని అన్నారు.తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించా లని తాసిల్దార్ సుధాకర్ కోరారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిఅన్నారు. వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు ఉధృతంగా ప్రవహిస్తుండటం తో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని కోరారు. పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని,యువ కులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జి.రవీందర్,ఏవో బి.తారాదేవి,ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు తడిపత్తిని తీయవద్దు

*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాత వార్త:*

వర్షం పడుతున్నప్పుడు,తగ్గిన వెంటనే తడి పత్తి తీయవద్దని కామేపల్లి ఏ వో బి.తారా దేవి రైతులను బుధవారం కోరారు.తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండటంతో పత్తి రైతులకు పలు సూచనలువ్యవసాయ శాఖ పరంగా చేశారు. పొడి పత్తిని మాత్రమే తీయాలని అన్నారు.తీసిన పత్తిని తడి నేలమీద కాకుండా పొడి ప్రదేశంలో అనగా పాలిథిన్ షీట్ మీద ఎం డబెట్టాలని సూచించారు.తడి పత్తిని నిల్వ చేస్తే పత్తిపై శిలీంద్రం బూజు వచ్చే అవ కాశం ఉంటుందని తెలిపారు. పత్తిని పొడి గదిలో మాత్రమే నిల్వ చెయ్యాలని ఆమె కోరారు.

## నిండుకుండలా వైరా ప్రాజెక్ట్

*వైరా టౌన్ అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*

వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరుకుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 18.3 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 20 అడుగులు చేరుకుంది. దీంతో నాలుగు అడుగుల పై వరద నీరు ప్రవహిస్తోంది వర్ష ప్రభావం వల్ల వరద ఎక్కువగా పెరగడం వలన రిజర్వాయర్ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొంగుతున్న వాగుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.

## కృంగిన పాత లింగాల పెద్ద చెరువు కట్ట కట్ట బలోపేతానికి చర్యలు వేగవంతం చేసిన ఇరిగేషన్ అధికారులు



*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి కామేపల్లి మండలం



పాత లింగాల పెద్ద చెరువు కట్ట బుధవారం కృంగింది.చెరువు కట్ట మధ్యలో అలుగు వద్ద కృంగింది.ఈ విషయాన్ని రైతులు, గ్రామస్తుల తెలుసుకున్న లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి హుటా హుటిన కృంగిన ప్రదేశానికి చేరుకొని పరిస్థితిని ఇరిగేషన్,మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో వారు స్పందించి అలుగు పక్కన జోరు వానలో జెసిబి తో కొంత భాగం గండి కొట్టి వరద నీటిని బయటికి పంపించారు. కృంగిన ప్రదేశంలో 40 ట్రిప్పుల మట్టిపోసి చెరువు కట్ట బలోపేతానికి చర్యలు తీసుకున్నారు.పొంచి ఉన్న ప్రమాదాన్ని అధికారులు నివారించడంతో రైతులు, గ్రామస్తులు శాంతించారు.చెరువు కట్ట కృంగకుండా నీరు వృధాగా పోకుండాశాశ్వతమైన చర్యలను తీసుకోవాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.చెరు వు కట్ట కృంగిన సమాచారాన్ని తెలుసుకు న్న జడ్పీ సీఈవో దీక్షారైనా, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.ర వీందర్ పాత లింగాల పెద్ద చెరువును సందర్శిం చారు.అలుగు వద్ద నెలకొన్న పరిస్థితిని పరిశీలించారు.కట్ట దెబ్బ తినకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇరిగేషన్ ఈ ఈ బి.కృష్ణ, డి ఈ బి.శంకర్,ఏ ఈ ఈ శ్యామ్ తదితరులు చెరువు కట్ట వద్ద మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవే క్షి స్తున్నారు.చెరువు కట్ట దెబ్బ తినకుండా అన్ని చర్యలను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు.వరద నీటి ఉధృతితో చెరువు కట్ట దెబ్బ తినకుండా వారు తగు చర్యలను చేపట్టారు.అలుగును వెడల్పు చేసి వరద నీటిని బయటికి పంపించ డంతో చెరువు కట్టకు ప్రమాదం తప్పింది.

## మొన్థా తుఫాన్ తో రైతుల ఆగం ఆగం

*మోటకొండూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

మొన్థా తుఫాన్ ప్రభావం వల్ల మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాలలో వాగులు, కుంటలు, చెరువులు, నిండి ముత్తడి పోస్తున్నాయి రోడ్లన్నీ జలమయమయ్యాయి రవాణా జనజీవనంస్తంభించింది ఎడతెరిపు లేకుండా బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో . వరి ధాన్యం , ప్రత్తి పంట, నీటి పాలయ్యాయి రైతులు ఆశలు అడియాశలు అయ్యాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ల ముందే తడిసి ముద్దయి న పంటలను చూసి రైతుల కన్నీరు మున్నీరయ్యారు మండలం కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు ఐ కె పి, పి ఎ సి ఎస్ కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం రైతుల జీవితం మొత్తం పంటపైనే ఆధారపడి ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులకు తక్షణ నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.